

నవతెలంగాణ

1 హన్మకొండ, వరంగల్, జయశంకర్, ములుగు, జనగామ, మహబూబాబాద్

ఆదివారం 14 మే 2023

దేశం నుండి బీజేపీని సాగనంపాలి : సీపీఎం

నవతెలంగాణ-ఐనవోలు

కర్నాటకలో జరిగిన ఓట్ల లెక్కింపులో మతోన్మాద బీజేపీనీ అక్కడి ప్రజలు ఓడించి లౌకిక పార్టీలకు పట్టం కట్టారని అలాగే రాబోయే లోక్‌సభ ఎన్నికలలోమతోన్మాద బీజేపీని అధికారం నుండి సాగనంపాలని సీపీఎం ఐనవోలు మండల కార్యదర్శి కాడబోయిన లింగయ్య అన్నారు. ఓట్ల లెక్కింపులో కాంగ్రెస్, జేడీఎస్ ఇతరులకు ఓట్లు వేసి గెలిపించిన ప్రజలు బీజేపీ ఓటమితో సంతోష పడుతున్నారన్నారు. బీజేపీ ప్రజావ్యతిరేక విధానాలు దళిత, ముస్లీం, క్రైస్తవులపై హత్యలు, అత్యాచారాలు, దాడులు చేస్తూ ప్రజాస్వామ్యాన్ని, లౌకికతత్వాన్ని దెబ్బతీస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను కారుచౌకగా తన అనుచరులకు ధారధత్తం చేస్తూ ప్రజల సొమ్మును లూటీ చేస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం చెప్పినట్టు వినని పార్టీలపై అనేక నిర్బంధాలు ప్రయోగిస్తుందని అలాగే 3 రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ 700 మంది రైతులు చనిపోవడానికి కారణమైన మతోన్మాద బీజేపీని కర్నాటకలోనే కాకుండా దేశమంతా ఓడించి దేశాన్ని బిజెపి పాలన నుండి రక్షించుకోవాలని అన్నారు.

పేదల సంక్షేమమే సీఎం కేసీఆర్ లక్ష్యం

వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్



నవతెలంగాణ-హసన్‌పర్తి

నిరుపేదల సంక్షేమమే సీఎం కేసీఆర్ లక్ష్యమని వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ అన్నారు. గ్రేటర్ వరంగల్ పరిధి 65వ డివిజన్ మధు తండాకు చెందిన లావుడ్య లక్ష్మీకి వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన రూ.90వేల ఆర్థిక సహాయచెక్కును అందజేశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న లక్ష్మీకి ఆర్థిక పరిస్థితి సరిగా లేకపోవడంతో తెలుసుకున్న కార్పొరేటర్ గుగులోతు దివ్యారాణిరాజునాయక్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా ముఖ్యమంత్రి సహాయనిధి కింద ఆర్థిక సహాయం చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తన స్వగృహంలో బాధితురాలికి చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ గుగులోతు దివ్యారాణిరాజునాయక్, ఆత్మ జిల్లా డైరెక్టర్ పంజాల భూపాల్‌గౌడ్, గ్రామపార్టీ అధ్యక్షుడు పోలెపల్లి రాజు, మాజీ సర్పంచ్ చుంచు రవీందర్ తదితరులున్నారు.

ప్రైవేట్ విద్యాసంస్థల గుర్తింపును రద్దు చేయాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మిశ్రీన్ సుల్తానా



నవతెలంగాణ-హనుమకొండ

సమ్మర్ క్యాంపుల పేరుతో అక్రమ దందా చేస్తున్న ప్రైవేటు విద్యా సంస్థల గుర్తింపు రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేసింది. శనివారం భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో హనుమకొండలోని అశోక జంక్షన్‌వద్ద ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థల దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మిశ్రీన్ సుల్తానా, మందశ్రీకాంత్ మాట్లాడుతూ ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థలకు ప్రభుత్వమే పెట్టుబడిగా వారికి మద్దతుగా ఉంటూ ప్రభుత్వరంగ విద్యాసంస్థలు కనుమరుగయ్యేవిధంగా చేయడంజరుగుతుందని, అదేవిధంగా ఈ సంవత్సరం 10వ తరగతి, ఇంటర్మీడియట్ ఫలితాలలో ప్రభుత్వ విద్యార్థులు తమ సత్తాను చాటుతున్నప్పటికీ ప్రభుత్వం మాత్రం ఎక్కడ వారి ప్రతిభను గుర్తించట్లేదని ఆవేదన పడ్డారు. జిల్లా విద్యాధికారులు ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థలతో కుమ్మక్కై ప్రభుత్వ విద్యను పేద, బడుగు, బలహీన వర్గాలకు అందని ద్రాక్షలాగా మార్చడానికి హస్తం కలిపారని తెలియజేశారు. అంతేకాకుండా ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకం అమలు చేస్తామని చెప్పి దాదాపు ఏడు ఎనిమిది సంవత్సరాల అయినప్పటికీ ఇప్పటివరకు అమలు చేయలేదని తెలియజేశారు. అదేవిధంగా హనుమకొండ జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థల హోర్డింగ్‌లు, ఫ్లెక్సీలనువెంటనే తొలగించాలని, జీవోలకు అనుగుణంగా ఫీజులను వసూలు చేయాలని, ముందస్తుగా ఎలాంటి పుస్తకాలు అమ్మకూడదని, సమ్మర్ క్యాంపుల పేరుతో విద్యార్థుల నుండి వేల ఫీజు వసూలు చేస్తూ పాఠశాలలు, కళాశాలలు నిర్వహిస్తూ వేసవి సెలవులు ప్రకటించినటువంటి ప్రభుత్వ సెలవులను కూడా విద్యార్థులకు ఇవ్వకుండా విద్యార్థులపై మానసిక ఒత్తిడిని తీసుకొస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. హనుమకొండ జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి అన్ని ప్రైవేట్ కార్పొరేటు ఫ్లెక్సీలను హోర్డింగ్‌లను వెంటనే తొలగించాలన్నారు. లేదంటే జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలు ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా వారు విద్యాశాఖ అధికారులను, ప్రైవేటు విద్యాసంస్థలను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి, స్టాలిన్ నవీన్ , సాయి కోబ్లర్, రూపేష్, క్రాంతి కిరణ్, రాహుల్, రత్నాకర్, తదితరులు పాల్గొన్నారు.

గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు

బాలాజీ ఆసుపత్రి తనిఖీ.. స్కానింగ్ సెంటర్ సీజ్



నవతెలంగాణ-నర్సంపేట

గర్భస్త్ర పిండ లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని వరంగల్ డీఎంఅండ్‌హెచ్‌వో కే.వెంకటరమణ అన్నారు. శనివారం పట్టణంలోని బాలాజీ మల్టీస్పెషాలిటీ ఆసుపత్రిని డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో పీ.ప్రకాష్ సిబ్బందితో కలిసి తనిఖీ చేపట్టారు. స్కానింగ్ సెంటర్‌ను పరిశీలించారు. స్కానింగ్ సెంటర్ రికార్డులను పరిశీలనకై చూపించాలని వైద్యురాలు డాక్టర్ పూర్ణిమను అడిగారు. ఆమె నుంచి సరైన సమాధానం రాలేదు.స్కానింగ్ చేసుకున్న వారి వివరాలను ఎందుకు రికార్డుల్లో పేర్కొనలేదని ప్రశించారు. వైద్యురాలు చెప్పే సమాధానం సంతృప్తికరంగా లేదని స్కానింగ్ సెంటర్ గదిని సీజ్ చేశారు.ఈ సందర్భంగా డీఎంఅండ్‌హెచ్‌వో వెంకటరమణ మాట్లాడుతూ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చేయడం చట్టరీత్యా నేరమన్నారు. ఈ ఆసుపత్రిలో నిర్ధారణ పరీక్షలు చేస్తున్నట్లు పలు ఆరోపణలు రాగా తమ బృందం తనిఖీ చేసి పలు దఫాలుగా నోటీసులు ఇచ్చామని అయినా సంతృప్తికరణమైన సమాధానం రాలేదన్నారు. స్కానింగ్ సెంటర్‌లో నిర్వహణకు సంబంధించి రికార్డులు లేవని గుర్తించామని తెలిపారు. చట్టపరిధిలో నియమావళి ప్రకారం స్కానింగ్ సెంటర్‌లను నిర్వహించుకోవచ్చని ఈ ఆసుపత్రిలో పూర్తిగా అందుకు విరుద్ధంగా చెప్పారు.

లింగ నిర్ధారణ చేసి అబార్షన్‌లు చేయడం చట్ట విరుద్ధమని పీసీపీఎన్‌డీటీ చట్టం ప్రకారం రికార్డులను, ఫాంఎఫ్, ఆపరేషన్ కేస్‌షీట్‌లు సక్రమంగా నిర్వహించడం లేదని సంజాయిషీ కోరగా సరియైన సమాధానాలు రానుందున ఈ స్కానింగ్ సెంటర్‌ను మూసివేసినట్లు తెలిపారు. గర్భస్థ లింగ నిర్ధారణ చేసినట్లయితే వైద్యాధికారుల బృందానికి సమాచారం ఇవ్వాలన్నారు. తరుచూ తనిఖీలు చేస్తూ నియంత్రణ చర్యలు చేపడుతామన్నారు.ఈ సందర్భంగా వైద్యాధికారి అరుణ్‌చంద్ర, డిప్యూటీడెమో అనిల్‌కుమార్, యాంటి ఉమెన్ ట్రాఫిక్ ఎస్ఐలు మల్లేశం, ఎండీ.ఫస్యుద్దీన్, ఆరోగ్య కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

జేపీఎస్‌ల సమస్య త్వరలోనే పరిష్కారం

నవతెలంగాణ-సుబేదారి

జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమస్యలుత్వరలోనే పరిష్కారమవుతాయని హనుమకొండ జిల్లా టీఎన్జీవోస్ అధ్యక్షుడు ఆకుల రాజేందర్ అన్నారు. ఆత్మహత్య చేసుకున్న జేపీఎస్ బైరీ సోనీ సంతాపసభ శనివారం కలెక్టరేట్లోని టీఎన్జీవో భవన్లో ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో జరిగింది. బైరి సోనీ ఆత్మకు శాంతి చేకూరాలని ఉద్యోగులు మౌనంపాటించి నివాళులర్పించారు. సంతాప సభలో రాజేందర్ మాట్లాడుతూ సోనీ కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపి జేపీఎస్‌లు ఎవరుఅధైర్య పడవద్దని ధైర్యంగా ఉండాలని త్వరలోనే సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరీ సోమయ్య, అసోసియేట్ అధ్యక్షులు పూల్లురు వేణు గోపాల్,కేంద్ర సంఘం నాయకులు శని శ్యామ్ సుందర్, కోశాధికారి పనికెల రాజేష్, లక్ష్మి ప్రసాద్, పంచాయతీ కార్యదర్శులు వెంకన్న, అశోక్, నరేష్, శ్రీనివాస్, అశోక్, మహేష్, శివ, జిల్లా నాయకులు సలీం, రాజేష్ ఖన్నా, పైడి రాజు, రాజీవ్, ఆకుల సుధాకర్, వెంకట్రాం రెడ్డి, రమేష్, శివ, శ్రీనివాస్, అశోక్, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

బందోబస్తు మధ్య జేపీఎస్ సోని అంత్యక్రియలు



నవతెలంగాణ-నర్సంపేట

రంగాపురం గ్రామ జూనియర్ కార్యదర్శి బైరు సోని అంతక్రియలు పోలీసుల బందోబస్తు నడుమ సాగింది..శనివారం పట్టణంలోని పాకాల రోడ్డులోని సోని ఇంటి వద్ద ఆమె మృతదేహాన్ని జేపీఎస్‌లు, పలువురు రాజకీయ పార్టీల నాయకులు సందర్శించి దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ మరణం పట్ల సంతాపం తెలిపారు. సమ్మెలో ఉన్న పలు ప్రాంతాల నుంచి జేపీఎస్‌లు చేరుకొన్నారు. ఏసీపీ సంపత్‌రావు నేతృత్వంలో పోలీసులు భారీగా మోహరించి బందోబస్తు చర్యలు చేపట్టారు. అంతక్రియల్లో జేపీఎస్‌ల నినాదాలు మారుమ్రోగాయి. డిమాండ్‌లను పరిష్కరించాలని జేపీఎస్‌లు సమ్మె చేస్తుండగా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహించడం వల్ల మనస్థాపానికి గురైన సోని ఆత్మహత్య చేసుకోవాల్సి వచ్చిందని ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. సోని కుటుంబాన్ని ఆదుకోవాలన్నారు.

సోని మృతదేహాన్ని సందర్శించిన రేవూరి, దొంతి

జేపీఎస్ సోని మృతదేహాన్ని మాజీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి, బీజేపీ జిల్లా

జూనియర్ పంచాయతీ కార్యదర్శుల నినాదాలు

పలువురు రాజకీయ నాయకులు సంతాపం



అధ్యక్షుడు కొండేటి శ్రీధర్, నాయకులు ఎడ్ల అశోక్‌రెడ్డి తదితరులు సందర్శించారు. ఆమె కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తంచేశారు. మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తదితర ఆ పార్టీ నాయకులు సోని మృత దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. సోని మరణానికి ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని తక్షణమే జేపీఎస్‌ల డిమాండ్‌లను పరిష్కరించి సమ్మెను విరమింప చేయాలన్నారు. బీఎస్‌పీ నియోజకవర్గ ఇంచార్జి డ్యాగల శ్రీనివాస్, టీజేఎస్ కో-ఆర్డినేటర్ ఎస్‌కే.జావెద్, జనసేన పార్టీ నాయకులు మేరుగు శివకోటి తదితరులు అంతక్రియల్లో పాల్గొన్నారు. సీఎం కేసీఆర్ నిర్లక్ష్యమే జేపీఎస్‌లు ఆత్మహత్యలు చేసుకోవాల్సి వస్తుందని ఈ మరణానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. సోని కుటుంబానికి ఎక్స్‌గ్రేషియో ప్రకటించి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు.

సీఎం కప్‌ను విజయవంతం చేయాలి : నగర మేయర్ సుధారాణి

నవతెలంగాణ-వరంగల్



సమన్వయంతో సీఎంకప్ నిర్వహణ విజయవంతంచేయాలని నగర మేయర్ గుండు సుధారాణి పేర్కొన్నారు. శనివారం ఖిలావరంగల్, వరంగల్ మండలాల నిర్వహణ కమిటీ సభ్యులతో ప్రధాన కార్యాలయంలోని మేయర్ ఛాంబర్‌లో ఏర్పాటు చేసిన సమావేశం లో మేయర్ ముఖ్య అతిథిగా పాల్గొని క్రీడల విజయవంతానికి తగుసూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ సీఎం కప్ నిర్వహణలో భాగంగా అథ్లెటిక్స్, ఫుట్‌బాల్, వాలీబాల్, కబడ్డీ, ఖో-ఖో వంటి 5 క్రీడాంశాల్లో పోటీలు నిర్వహించనున్న నేపథ్యంలో ఖిలావరంగల్ మండలానికి సంబంధించి ప్రభుత్వ జూనియర్ కళాశాల శంభునిపేటలో వరంగల్ మండలానికి సంబంధించి ఓ సిటీ ఇండోర్ స్టేడియంలో ఆసక్తి గల క్రీడాకారులు తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. ఇందుకోసం ఆయా మండల, డివిజన్ ల కార్పొరేటర్లు క్రీడా కారులను నమోదు చేసుకునేలా ప్రోత్సహించాలన్నారు.

క్రీడలు జరిగే క్రమంలో బల్దియా నుండి క్రీడాకారులకు కనీససౌకర్యాలు స్నాక్స్ కల్పిస్తామని. ఈనెల 15-17 వరకు మండల స్థాయిలో 22-24 వరకు జిల్లాస్థాయిలో, 28-31 వరకు రాష్ట్రస్థాయిలో క్రీడలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

ఆటల విజయవంతం కోసం విద్య వైద్య, ఆరోగ్య, పోలీస్, రెవిన్యూ, మునిసిపల్, స్పోర్ట్స్ శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి నిబద్ధతతో నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో స్పోర్ట్స్ అధికారి ఇందిరా, డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గుడిసెవాసుల కలలు సాకారం చేసిన ప్రభుత్వం



నవతెలంగాణ-మట్టెవాడ

వరంగల్ తూర్పు నియోజకవర్గంలో గుడిసెవాసులకు పట్టాలు అందడంతో పేద ప్రజలముఖంలో ఆనందం వెల్లివిరిసింది. జీవో నెం.58,59 ప్రకారం పేదలు దరఖాస్తు చేసుకోగా లెనిన్‌నగర్‌లో నివసిస్తున్న 300 మందికి వచ్చిన పట్టాలను లెనిన్‌నగర్ అధ్యక్షులు భోగి సురేష్, 42వ డివిజన్ ఇంచార్జి మాజీ కార్పొరేటర్ పీపీసీఎస్ చైర్మన్ కేడల పద్మజనార్ధన్‌తో కలిసి వరంగల్ తూర్పుఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ శనివారం గుడిసె వాసులకు పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలు ఎన్నో ఏళ్లుగా కంటున్న కలలు నేడు సాకారమయ్యాయని గుడిసెవాసులకు ఇచ్చిన మాట ప్రకారం పట్టాలను సీఎం కేసీఆర్ అందజేశారని అన్నారు. గత పాలకులు పేదవారిని ఓటు బ్యాంకుగా చూసేవారని అందుకు విరుద్ధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదల అభివృద్ధికోసం అహర్నిశలు కష్టపడుతుందని అన్నారు. గతంలో మేయర్‌గా ఉన్న సమయంలో గుడిసె వాసుల కోసం కాలనీలను అభివృద్ధి చేశానని నేడు

పేదల అభివృద్ధే బీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యం

పట్టాల పంపిణీలో ఎమ్మెల్యే నన్నపునేని

ఎమ్మెల్యేగా పట్టాల పంపిణీ తన చేతుల మీదుగా అందించడం సంతోషంగా ఉందని అన్నారు. బిజెపి కాంగ్రెస్ నాయకులు ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుకోవడం తప్ప పట్టించుకున్న పాపానపోరని ఎలక్షన్లు వచ్చేటప్పుడు కనిపించే అలాంటి నాయకులకు ప్రజలే బుద్ధి చెప్పాలన్నారు. ఎమ్మెల్యేగా వరంగల్ తూర్పు నియోజకవర్గాన్ని కేసీఆర్, కేటీఆర్‌ల చలవతో అన్ని రకాలుగా అభివృద్ధి చేసుకుంటున్నామని వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, నూతన బస్టాండ్, కలెక్టరేట్, సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మించుకోవడం జరిగిందన్నారు. తాను చేసిన అభివృద్ధి కళ్ళముందు కనిపిస్తుందని తెలియజేశారు. రాబోయే కాలంలో లెనిన్ నగర్ చుట్టూ రింగ్ రోడ్డు వస్తుందని దీంతో మీ ప్లాట్లుకి విపరీతమైన డిమాండ్ వస్తుందని కెసిఆర్ చల్లని చూపుతో రూ.20 లక్షల విలువగల భూమి పేదలకు సొంతమైందని ఆ కృతజ్ఞతను నిలబెట్టుకోవాలని కోరారు.

గతంలో పేదలకు పట్టాలు అందిస్తాం అన్న కెసిఆర్ మాట నిలబెట్టుకొని 58, 59 జీవో ప్రకారం పట్టాలను అందజేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ డివిజన్లో కార్పొరేటర్ లు దిద్దు కుమారస్వామి సోమిశెట్టి ప్రవీణ్ పల్లం పద్మావతి ఓని భాస్కర్ జెడ్ ఆర్ సి నెంబర్ చింతకుల సునీల్ 58,59 నిర్వహణ బాధ్యులు దుబ్బ శ్రీనివాస్ మర్రి శ్రీనివాస్ కూడా డైరెక్టర్ మోడం ప్రవీణ్ డివిజన్ అధ్యక్షులు కర్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పలివేల్పుల శివారులో బాలుడు మృతి

నవతెలంగాణ-హసన్‌పర్తి



కాకతీయ పోలీసుస్టేషన్ పరిధి పలువేల్పుల శివారులో బాతుల బాలుడు ప్రమాదావశాత్తు చెరువులో పడి మృతిచెందిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. మృతి విషయం తెలిసిన కేయూ ఇన్‌స్పెక్టర్ దయాకర్ శనివారం ఘటనస్థలం చేరుకొని మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబ సభ్యులు, పోలీసుల కథనం ప్రకారం ఆంధ్రప్రదేశ్ నెల్లూరు జిల్లా ఉలువపాడు జిల్లాకు చెందిన దేవరకొండ రవి కుటుంబసభ్యులతో కలిసి బాతులను మేపుతూ సంచార జీవనం చేస్తున్నాడు. వీరు 10 రోజుల క్రితం పలువేల్పుల శివారులో గుడిసెవేసుకొని జీవనం సాగిస్తున్నారు. ఈ క్రమంలో దేవరకొండ రవి కుమారుడు నవీన్ (14) బాతులు మేపుకుంటూ పలివేల్పుల శివారులోని విహారి లాడ్జ్ ఎదురుగా ఉన్న చినరాయప్ప చెరువులో బాతులను దింపి వాటిని మేపుతుండగా ప్రమాదావశాత్తు నీటిలో మునిగాడు. దీంతో నవీన్ ఆచూకి కోసం పలుమార్లు ప్రయత్నం చేసినప్పటికి ఫలితంలేకుండాపోయింది. శనివారం ఉదయం కేయూ పోలీసులకు సమాచారం అందించగా కేయూ ఇన్‌స్పెక్టర్ దయాకర్ ఘటన స్థలాన్ని పరిశీలించి నవీన్ ఆచూకి గుర్తించి మృతదేహాన్ని వెలికితీసారు. మృతుడి తండ్రి రవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ దయాకర్ తెలిపారు.

ఐకేపీ సెంటర్‌లో ధాన్యం మాయం

నవతెలంగాణ-కమలాపూర్



వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యం మాయంకావడంతో రైతు లబోదిబోమంటున్నారు. రైతుకథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. కమలాపూర్ మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో గూడూరుకు చెందిన పాక కుమార్‌యాదవ్ శుక్రవారం సాయంత్రం తన వరి ధాన్యాన్ని ఆరపోసి శనివారం వడ్లు నేర్పుదామని వచ్చేసరికి 10బస్తాల వడ్లు మాయమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై ఐకేపీ సెంటర్ ఇన్చార్జిలను అడగగా మాకు ఏమీ తెలియదు వడ్ల కావాలి మీరే ఉండి చూసుకోవాలని అంటూ పట్టించుకోవడంలేదని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో వెంటనే 100కు డయల్ చేయగా పోలీసులు వచ్చి ఫిర్యాదు చేస్తే దర్యాప్తు చేస్తామని చెప్పినట్లు రైతులు తెలిపారు. కష్టపడి పండించిన పంట అకాల వర్షంతోనష్టపోగా మిగిలిన పంటను తీసుకువస్తే ఆరబోసిన ధాన్యంను దొంగలించడంపై ఆవేదన వ్యక్తం చేస్తూ తమకు న్యాయం చేయమని రైతు అధికారులను వేడుకున్నారు.

కర్ణాటక విజయంతో కాంగ్రెస్ నేతల సంబరాలు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్ అఖండ విజయం సాధించిన సందర్భంగా హనుమకొండ జిల్లా కాంగ్రె స్ కమిటీ అధ్యక్షులునాయిని రాజేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాల యం అశోక జంక్షన్‌లో బాణసంచా పేల్చి స్వీట్స్ పంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. ఈసందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. బీజేపీ పాలనలో ప్రజలు విసిగిపోయారు, బీజేపీ కాలం చెల్లింది ప్రజలు బీజేపీ ప్రభుత్వం వల్ల ప్రజలు ఎన్ని ఇబ్బందులు పడ్డారో అని ఎంత అవినీతి పాలనతో నరకయాతన అనుభవించారని, ప్రజలు బీజేపీ పాలనతో విసుగు చెందారు. ఎప్పుడు ఎన్నికలు వస్తాయని ఎదురు చూశారు. ఓటుతో తగ్గ గుణపాఠం చెప్పారని కాంగ్రెస్‌పార్టీతో సామాన్య బడుగు బలహీనవర్గాలకు న్యాయం జరుగుతుందని ప్రజలు ఆలోచించారని, దేశ ప్రజలు బీజేపీ పాలన నుండి ఏవిధంగా అయితే విముక్తి కోరుకుంటున్నారో రాష్ట్ర ప్రజలు కూడా కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దెదించి వారి అవినీతి పాలనకు చరమగీతం పాడి, ఇక పతనం మొదలైంది బీజేపీకి, బీఆర్ఎస్‌పార్టీకి మరో ఆరు నెలల్లో తెలంగాణ రాష్ట్రంలో రాబోవు ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజారిటీతో అధికారంలోకి వస్తుందన్నారు.

వరంగల్ : కర్ణాటక ఎన్నికల ఫలితాలలో కాంగ్రెస్ పార్టీ గెలిచినందుకు కాంగ్రెస్ వర్గీయుల సంబరాలు అంరాన్నంటాయి. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో 22వ డివిజన్ పోచమ్మ మైదాన్ లో పీసీసీ కొండ దంపతుల ఆదేశాలు మేరకు సయ్యద్ వస్సిం అధ్వర్యంలో బాణసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో పీసీసీ మెంబర్ నల్గొండ రమేష్, మీసాల ప్రకాష్, చిప్ప వెంకటేశ్వ ర్లు, బొట్ల ప్రసాద్, చిట్టి మల్ల శ్రీనివాస్, బత్తుల వినోద్, దాసరి రాజేష్, మారేడు నర్సన్న, ఖాళీ ల్, ఎండి అఫ్జల్, ఎండి జమీల్, సందీప్, సిద్దం రామ, ముదసాని రాధిక- శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.







గుడిసెలు వేసుకున్న పేదలందరికి పట్టాలివ్వాలి

సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు మంద సంపత్

నవతెలంగాణ-హన్మకొండ

హనుమకొండ మహాత్మ జ్యోతిరావుపూలే లోని ప్రభుత్వ భూమిలో గత 15 ఏళ్లుగా గుడిసెలు వేసుకొని జీవనం కొనసాగిస్తున్న ప్రతీ ఒక్కరికి పట్టాలు ఇవ్వాలని సీపీఎం హన్మకొండ జిల్లా కమిటీ సభ్యులు మంద సంపత్ అన్నారు. శనివారం 31వ డివిజన్ మహాత్మా జ్యోతిరావుపూలేనగర్‌లో జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి రెవెన్యూ అధికారులతో కలిసి సర్వే చేశారు. ఈ సందర్భంగా మంద సంపత్ మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలో ప్రభుత్వ భూములను కాపాడి నిరుపేదలకు పంపిణీ చేసిన చరిత్ర సీపీఎం పార్టీకి ఉందన్నారు. దీంతోపాటు జేపీనగర్‌లో సీపీఎం ఆధ్వర్యంలో 15 ఏళ్లుగా ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకుని నివాసం ఉంటున్న ప్రతీ కుటుంబం 58 జీవో ప్రకారం దరఖాస్తులు చేసుకున్నారని ప్రతిఒక్క కుటుంబానికి పట్టాలు ఇవ్వాలన్నారు. కానీ సర్వేనంబర్ల పేరుతో, మండల మార్పుల పేరుతో ఇక్కడ జీవిస్తున్న పేదలను అయోమయానికి గురిచేస్తున్నారన్నారు. ఇక్కడ జీవిస్తున్న 250 కుటుంబాలకు కరెంట్, ఇంటి పన్ను, ఓటర్ కార్డు ప్రతిఒక్కటీ కలిగి ఉన్నా కేవలం 10 మందికి మాత్రమే పట్టాలు ఇచ్చి మిగిలినవారికి మొండిచేయి చూపించడం సరికాదన్నారు. ఇప్పటికైనా అన్ని కుటుంబాలకు పట్టాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు అలకుంట్ల యకయ్య, దూడపాక రాజేందర్, కంచర్ల కుమరస్వామి, నోముల కిషోర్, ఎన్నాం వెంకటేశ్వర్లు, అలకుంట్ల మల్లయ్య, కాలనీవాసులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం



నవతెలంగాణ-వరంగల్

క్రీడలతో మానసిక, శారీరక ఆరోగ్యం మని వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రెసిడెంట్ తోట నరసయ్య లింగం అన్నారు. వరంగల్ దేశాయిపేట సీకేఎం కళాశాల మైదానంలో వాసవి క్లబ్ రీజియన్-4 చైర్మన్ డాక్టర్ వల్లాల పథ్వీరాజ్ ఆధ్వర్యంలో రీజియన్ స్పోర్ట్స్‌మీట్‌లో ముఖ్య అతిథిగా విచ్చేసి మరథాన్, చెస్, షటిల్ విజేతలకు బహుమతులు ప్రధానం చేస్తూ మాట్లాడారు. కోవిడ్ తరువాత ఆరోగ్య పరిస్థితుల్లో చాల మార్పులు వచ్చాయని, వయస్సుతో నిమిత్తం లేకుండా రోగాల బారిన పడుతున్నారని అన్నారు, మహిళలు కూడా తమ ఆరోగ్య పరిరక్షణలో వ్యాయామం ముఖ్యభాగం చేసుకోవాలన్నారు, వాసవి క్లబ్ వరంగల్, వాసవి క్లబ్ ప్రతాపరుద్ర, వాసవీ క్లబ్ అభ్యుదయ, వాసవీ క్లబ్ వనితా క్వీన్స్ ప్రతినిధులు పాల్గొన్నారు, మొదటగా మరథాన్ పందెంను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.శశిధర్‌రావు జెండాఊపి ప్రారంభించారు, చెస్‌పోటీని దొడ్డ మోహన్‌రావు ప్రారంభించారు. షటిల్ పోటిని జేసీఐ ప్రతినిధి కార్తీక్ సుతారి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బొడ్ల మోహన్, వల్లాల నాగేశ్వర్ రావు, పుల్లూరి కిషోర్, రేగొండ రమేష్, లక్ష్మణ్, నాగరాజ్, తదితరులు పాల్గొన్నారు.

జేపీఎస్ సోనిది ఆత్మహత్యే : ఎమ్మెల్యే పెద్ది

నవతెలంగాణ-ఖానాపురం


మండలంలో రంగాపురం గ్రామపంచాయతీ పరిధిలో జూనియర్ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న బైరి సోనీది ఆత్మహత్యేనని ఈ ఘటనపై బైరి సోని తండ్రి శ్రీనివాస్ స్పష్టత ఇచ్చారని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జేపీఎస్ బైరి సోని ఆత్మహత్య ఘటనను అడ్డంపెట్టుకొని ప్రతిపక్ష రాజకీయ పార్టీలు కావాలనే తెలంగాణ ప్రభుత్వాన్ని తప్పుపట్టాలని చూస్తున్నాయన్నారు. జేపీఎస్ సోనీది ముమ్మాటికి ఆత్మహత్య అని, సోనీ భర్త వేధింపులు తాలలేకనే ఆత్మహత్య చేసుకున్నట్లు మృతురాలి తల్లిదండ్రులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఆమె భర్త ప్రసాద్‌పై కేసు నమోదుచేసి విచారణ చేస్తున్నారన్నారు. తల్లిదండ్రుల ఇచ్చిన ఫిర్యాదును పరిగణలోకి తీసుకోకుండా ప్రతిపక్షాలు బాధితురాలు మరణాన్ని వారి స్వార్థ రాజకీయాల కోసం దుష్ప్రచారం చేయడం విచారణకరమని అన్నారు.

దీనిని ప్రజలందరూ గమనించాలని మృతురాలికి ఏడు సంవత్సరాల పాప ఉందని పాప చదువు బాధ్యతలు వరంగల్ జిల్లా కలెక్టర్ తీసుకున్నారని కుటుంబంలో ఒకరికి అవుట్ సోర్సింగ్ పద్ధతిలో ఉపాధి అవకాశాన్ని కల్పించనున్నట్లు జిల్లా కలెక్టర్‌హామీ ఇచ్చారని తెలిపారు. మృతురాలి కుటుంబానికి ఇచ్చిన హామీలు త్వరలో పూర్తయ్యే విధంగా తన వంతు కృషి చేస్తామని అన్నారు.

నిప్పుల కుంపటిలా భానుడి భగభగలు

వడగాలులతో జనం ఉక్కిరి బిక్కిరి

నవతెలంగాణ-చెన్నారావుపేట



భానుడి భగభగ లకు మండలంలో అగ్నిగుండంలా మారుతుంది , గత పది రోజులుగా మండుతున్న ఎండలు వడగాలులతో ప్రజలు తల్లడిల్లి పోతున్నారు. మండలంలో 44 డిగ్రీల పైగా గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి ఉదయం 8 గం టల నుంచి సూర్యుడు తన ప్రతాపాన్ని చూపిస్తుండగా మధ్యాహ్నం నిప్పులు కొలిమి తలపిస్తుంది, సాయంత్రం ఏడు గంటల వరకు వేడి తీవ్రత తగ్గడంలేదు, అటు కనిష్ట ఉష్ణోగ్రతలు సైతం 28 డిగ్రీ లు దాటిపోయాయి మధ్యాహ్నం ఎండ తీవ్రతకు ప్రజలు ఇళ్లకే పరిమితం అవుతు న్నారు. చిన్నపిల్లలు వద్దులు అవస్థలు పడవలసి వస్తుంది, మండే ఎండలతో చిరు వ్యాపారులు, కూలీలు విలవిలాడిపోతున్నారు. చెన్నారావుపేట ప్రధాన రహదారిపై జనసంచారం లేక నిర్మానుషంగా మారుతున్నాయి, గత రెండు మూడు రోజులుగా భారీగా పెరిగిన ఉష్ణోగ్రతలకు వేడి గాలులు తోడవడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. తప్పని పరిస్థితుల్లో అత్యవసర పనులపై ఓ ప్రయాణికుడు పెద్దపెద్ద మోతుకు ఆకులతో తల నిండా చుట్టూ చుట్టుకొని ప్రాణాలను కాపాడుకుంటున్నారు. అలాగే సేద తీర్చుకునేందుకు శీతాలపానీయాలను ప్రజలు ఆశ్ర యిస్తున్నారు. అకాల వర్షాలతో వాతావరణం చల్లదనంగా ఉంది అనుకునే క్రమంలో సూర్యుడి ప్రతాపం ప్రజలపై చూపిస్తున్నాడు మండలంలో 43 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి , ఉద్యోగులు వ్యాపారస్తులు రోజువారి కూలీలు విధులు నిర్వహించలేకపోతున్నామని పని వేళలు మార్చాలని కార్మికులు, కార్మిక సంఘాలు ఉపాధి హామీ కూలీలు కోరుతున్నారు.

ఇప్పుడే ఇలా ఉంటే ముందు ముందు పగటి ఉష్ణోగ్రతలు 50 డిగ్రీలు దాటే ప్రమాదం ఉందని ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే సాధారణ ఉష్ణోగ్రతల కంటే రెండునుండి మూడు డిగ్రీలు అధికంగా నమోదయ్యాయని గతవారం రోజుల నుండి అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశాలు ఉన్నాయని ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు.

పోగొట్టుకున్న బ్యాగు, బంగారం అప్పగింత

నవతెలంగాణ-కాజీపేట



రైలులో ప్రయాణికుల బ్యాగులు తారుమారాయ్యాయి. ఒకరు బ్యాగు మరొకరు తీసుకువెళ్లిన బ్యాగ్‌ను ప్రయాణికుడు మానవతా ధృక్పథంతో తిరిగిపోలీసులకు అప్పగించిన సంఘటన శనివారం కాజీపేటలో చోటుచేసుకుంది. కాజీపేట జీఆర్‌పీ సీఐ రామ్మూర్తి తెలిపిన వివరాల మేరకు శుక్రవారం సాయంత్రము గోరంటల రాజేశ్వర్‌రెడ్డి భార్య గోరంటల జ్యోతిలు ఘట్‌కేసర్ రైల్వే స్టేషన్‌లో కాకతీయ ప్యాసింజర్ ట్రైన్‌లో ఘన్‌పూర్‌కు బయలుదేరిరాత్రి 9 గంటలకు ఘన్‌పూర్ రైల్వేస్టేషన్ లో సదరు ఇద్దరు భార్య భర్తలు రైలు దిగే సమయంలో వారి బ్యాగ్‌కు బదులు వేరే ప్రయాణినికుని నల్లబ్యాగ్‌ను తీసుకోని ఇంటికి వెళ్లి బ్యాగును చూసేసరికి ఆ బ్యాగు వారిదికాదని వెంటనే రాజేశ్వర్‌రెడ్డి కాజీపేట జీఆర్పీ పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించి ఆట్టి బ్యాగును స్టేషన్‌కు తీసుకురావడం జరిగిందన్నారు. బ్యాగ్‌లో 4తులాల బంగారుహారము, చెవి కమ్మలు, బట్టలు ఉన్నాయి. బంగారుఆభరణాల విలువరూ.2.50లక్షలు ఉంటుందన్నారు. వెంటనే కాజీపేట రైల్వేస్టేషన్ సీసీ పుటేజి చూసి సదురు బాధితులను ఆచూకి తెలుసుకోగా హన్మకొండకు చెందిన లక్ష్మణ్ గౌడ్‌గా గుర్తించి బ్యాగులను ప్రయాణికులకు అప్పగించడం జరిగిందన్నారు. ఇట్టి విషయంలో చాకచక్యంగా వ్యవహరించిన ఆర్పీసీ రాజ్‌కుమార్, ఆర్‌హెచ్‌సీ జాన్‌లను ఉన్నతాధికారులు అభినందించారు.

మైలారంలో ఘనంగా ప్రతిష్టాపన మహోత్సవం

నవతెలంగాణ-గణపురం

మండలంలోని మైలారం గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ శ్రీ కంఠమహేశ్వరుల ప్రతిష్టాపన మహోత్సవాన్ని పురస్కరించుకొని రెండవ రోజు శనివారం హెూమం నిర్వహించారు. ఐదు రోజుల కార్యక్రమంలో భాగంగా రెండో రోజు కార్యక్రమానికి పెద్ద ఎత్తున గ్రామస్తులు తరలివచ్చారు. వేద పండితులు శాస్త్రోక్తంగా హెూమ క్రతువులను నిర్వహించారు. గ్రామం నుండి పెద్ద ఎత్తున మహిళలు మంగళహారతులతో తరలివచ్చి పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు పబ్బ సదయ్య గౌడ్, ఆలయ నిర్మాణ కమిటీ అధ్యక్షులు మారగాని శ్రీనివాస్ గౌడ్, గౌడ సంఘం పెద్దలు మారగాని సదానందం గౌడ్, బైరగాని కుమారస్వామి గౌడ్, చందు గౌడ్, గోపాల్ గౌడ్ పాల్గొన్నారు.



అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక





జీవో ఇచ్చి జీపీకి పంపండి...

కేసీఆర్ బెదిరింపులకు భయపడొద్దు..

వైయస్సార్ తెలంగాణ పార్టీ జిల్లా అధ్యక్షుడు అప్పం కిషన్

నవతెలంగాణ-భూపాలపల్లి

తెలంగాణ ప్రభుత్వం స్పందించి జూనియర్ పంచాయతీ కార్యదర్శులను క్రమబద్ధీకరణ జీవో విడుదల చేయాలని జీవో ఇచ్చి జిపి కి పంపాలని వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు అప్పం కిషన్ డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలో కార్యదర్శిలు చేస్తున్న సమ్మెకు సంఘీభావం భావం తెలిపి ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులను, ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులు విధుల్లో చేరకుంటే ఉద్యోగాల నుంచి తొలగిస్తామని ప్రభుత్వం బెదిరించడం నిజంగా దుర్మార్గమన్నారు. జేపీఎస్ లు, ఓపీఎస్ లు చేపట్టిన సమ్మెలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు విధుల్లో చేరకుంటే ఉద్యోగాల నుంచి తొలగిస్తామని కార్యదర్శులకు ప్రభుత్వం బెదిరింపులకు పాల్పడుతున్నదని ప్రభుత్వం ఇలాంటి బెదిరింపులు మానుకోవాలని లేకపోతే ప్రభుత్వానికి కొద్ది నెలల్లోనే తెలంగాణ ప్రజలే టెర్మినేట్ చేస్తారని తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు ఎవరూ అధైర్యపడొద్దని మీ సమస్యలు పరిష్కారం అయ్యే వరకు కొట్లాడతామని పేర్కొన్నారు. టిఎస్పిసి ద్వారా కొలువులు పొందిన వారిపైనా ఈ ప్రభుత్వం అణచివేత అవలంబిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.నిజానికి, మూడేళ్ల తర్వాత వారి సర్వీసు రెగ్యులరైజ్ చేస్తామని రాష్ట్ర ప్రభుత్వమే ప్రకటించింది. ఆ తర్వాత మరో ఏడాది పాటు పొడిగించింది. నాలుగేళ్ల తర్వాత కూడా కుదరదు అంటే ఎలా అని ప్రశ్నించారు. అంతేకాకుండా, ఈమధ్యే వేతన సవరణ కోరుతూ ఆందోళనకు దిగిన విద్యుత్తు శాఖలో ఆర్టిజన్లను విధుల్లోంచి తొలగించిందనీ గుర్తు చేశారు. ఇలా బెదిరింపులు, అదిరింపులతో ఉద్యోగులను లొంగదీసుకోవడం కేసీఆర్ సర్కారుకు పరిపాటిగా మారిందని కిషన్ మండిపడ్డారు. కార్యదర్శుల ఆందోళనలకు వైయస్సార్ తెలంగాణ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మధుకర్ రెడ్డి,మోహన్ క్రాంతి రమేష్ శ్రీనివాస్ రవి పవన్ కుమార్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

పేద ప్రజల ఆర్తనాదాలు వినిపించే పత్రిక నవతెలంగాణ

సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు

పత్రిక అభివద్ధిలో భాగస్వాములు కావాలి

వరంగల్ ఉమ్మడి జిల్లా రీజనల్ మేనేజర్ దేవేందర్ రావు

భూపాలపల్లి లో నవతెలంగాణ విలేకరులు సిపిఐ(ఎం) ప్రజాసంఘాల నాయకుల వర్క్ షాప్

నవతెలంగాణ-భూపాలపల్లి

సమాజంలోని పేదప్రజల సమస్యలపై నిరం తరం పోరాడుతూ గుడిసెవాసులకు వెన్నుదన్నుగా ఉంటు పేద ప్రజలకు ఆర్తనాధాలను వినిపించే పత్రిక 'నవతెలంగాణ' మాత్రమేనని పేద ప్రజల గొంతుకైనా ఈ పత్రికను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని శ్రామిక భవనంలో నవతెలంగాణ విలేకరులు సిపిఐ (ఎం) పార్టీ ప్రజాసంఘాల నాయకుల నవ తెలంగాణ క్యాంపెయిన్ ఉమ్మడి సమావేశానికి సిపిఐ (ఎం)జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు చెన్నూరి రమేష్ అధ్యక్షత వహించగా... నవతెలంగాణ ఉమ్మడి వరంగల్ జిల్లా రీజనల్ మేనేజర్ దేవేందర్ రావు తో కలిసి సిపిఐ(ఎం)జిల్లా కార్యదర్శి బందు సాయిలు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. ముందుగా సిపిఐ (ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు జే. వెంకటేష్ ఆన్లైన్ ద్వారా మాట్లాడుతూ పార్టీ విధివిధానాలు పత్రిక ఆవశ్యత వివరించారు. అనంతరం బంధు సాయిలు మాట్లాడుతూ.... దాదాపు మీడియా అంతా కార్పోరేట్ కబంధహస్తాల్లో ఉందని కేవలం కార్మిక పే ద బడుగు, బలహీన వర్గాల సమస్యలను ప్రభుత్వం దష్టికి తీసుకువచ్చేది 'నవతెలంగాణ' మాత్రమే అన్నారు. కాబట్టి నవతెలంగాణ పత్రికన ప్రతి ఒక్కరు ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. పత్రిక సర్క్యులేషన్ పెంచడానికి మండలాల వారీగా కమిటీలు పూర్తి బా ధ్యత తీసుకుని అనుకున్న లక్ష్యం



సాధించాలని కోరారు. ఈనె ల 15 నుండి 31 వరకు 'నవతెలంగాణ' పత్రిక స ర్క్యులేషన్ పెంచడానికి ప్రత్యేక కార్యచరణ చేపట్టా మని పత్రిక సర్క్యులేషన్ పెంచాలని కాబట్టి ఈ కా ర్యక్రమాన్ని పార్టీ, పత్రిక ఉద్యోగులు విలేకరులు సహ కరించి విజయవంతం చేయాలని కోరారు.

నవతెలంగాణ ఉమ్మడి వరంగల్ జిల్లా రీజినల్ మేనేజర్ దేవేందర్ రావు మాట్లాడుతూ.. పత్రిక అభివద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు కరోనా కష్టకాలంలో సైతం పత్రిక ముందుకు సాగుతుందని రానున్న ఎన్నికల దష్ట్యా మన గలాన్ని వినిపించేందుకు సర్కులేషన్ ముఖ్యమైందన్నారు. విలేకరులతోపాటు పార్టీ ప్రజాసంఘాల నాయకులు కార్యకర్తలు చందాదారులను చేర్పించి అభివద్ధికి తోడ్పడాలన్నారు.సమిష్టి కషితో ప్రస్తుతం పత్రిక విజయవంతంగా నడిపించడం జరుగుతుందని హర్షం వ్యక్తం చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో వర్క్ షాప్ రోజే (22) సంవత్సరం చందాలు కావడం అభినందనీయమని కొనియాడారు.



చందాదారులకు రసీదు అందజేత...

జిల్లా కేంద్రంలోని శ్రామిక భవనంలో జరిగిన వర్క్ షాప్ లో ఒకేరోజు 22 సంవత్సరం చందాలు పూర్తయ్యాయి ఇందులో పార్టీ నాయకులతోపాటు, వార్డు సభ్యులు సైతం నవతెలంగాణ చందాలను తీసుకున్నారు. దీంతో వరంగల్ రీజనల్ మేనేజర్ దేవేందర్ రావు చేతుల మీదుగా రసీదులను అందజేశారు. ఈ కార్యక్రమంలో నవతెలంగాణ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఎర్రం సతీష్ కుమార్, జిల్లా ఇన్చార్జి సుధాకర్, జిల్లా రికవరీ ఇన్చార్జి రంగారావు,

సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పొలం రాజేందర్,జిల్లా కమిటీ సభ్యులు వెలిషెట్టి రాజయ్య, సకినాలా మల్లయ్య,గుర్రం దేవేందర్,అత్కురి.శ్రీకాంత్,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పొలంచిన్న రాజేందర్, పార్టీ సభ్యులు శ్రవణ్,నరేష్,రవికుమార్,రవి, సజన్,అఖిం,విజయ లక్ష్మి,కోమల,కవిత,రజిత, ఆత్కురిశ్రీధర్,గోలిశ్రీనివాస్, ఆయా మండలాల నవతెలంగాణ విలేకరులు పాల్గొన్నారు..

జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలి

డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆత్కూరి శ్రీకాంత్

నవతెలంగాణ-భూపాలపల్లి

జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శ్రీకాంత్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో కొనసాగుతున్న పంచాయతీ కార్యదర్శిల దీక్షకు శనివారం మద్దతు పలికి మాట్లాడారు.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జూనియర్ పంచాయతీ కార్యదర్శులకుఇప్పటివరకు సంక్లిష్టమైన జాబ్ చార్ట్ ఇవ్వలేదని ,సమయపాలన లేకుండా మీటింగ్ కండక్ట్ చేస్తున్నారనిదానివలన ప్రాణాపాయ పరిస్థితులు ఏర్పడుతున్నాయన్నారు.వారికి సరైన టైమింగ్స్ కేటాయించకుండా రెవెన్యూ మరియురెవిన్యూ మరియు హెల్త్ కు సంబంధించినఅధిక అధిక పని ఒత్తిడి వలనఅనారోగ్యాల గురై తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మానసిక ఒత్తిళ్లకు లోన్ అవుతున్నారని దీనివల్ల వారి భవిష్యత్తులకు ప్రమాదం ఉందన్నారు. మహిళలకు కార్యదర్శులకు కనీసం వెటర్నటీసెలవులు కూడా ఇవ్వడం లేదని ఇంత చేసినవారి ఉద్యోగ భద్రత లేదని వాపోయారు,అంతేకాకుండా జీవో ఎంఎస్ నెంబర్26డీ 17 8 2021 రద్దుచేసిప్రొబెస్నరీ పీరియడ్ కాలమును మూడు సంవత్సరాలకు పరిమితం



చేస్తూ రెగ్యులర్ చేయాలని పనిచేసిన మూడు సంవత్సరాల ప్రవేషనరీ పీరియడ్ కాలాన్ని కూడా సర్వీస్ కాలంగా పరిగణించిసీనియర్ అసిస్టెంట్ పే స్కేలు అమలు చేయాలని డిమాండ్ చేశారు .ఔట్సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శి వ్యవస్థను పూర్తిగా రద్దు చేస్తూప్రస్తుతం ఉన్న ఓటిఎస్లను జెపిఎస్ లతో పాటు రెగ్యులర్ చేయాలని, తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం సంక్లిష్టమైన జాబ్ చార్ట్ ను ఇచ్చి జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలను ఉదతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ,గర్ల్స్ కన్వీనర్ స్వర్ణలత డివైఎఫ్ఐ ,నాయకులు హకీం ,కవిత రజిత రఘు ప్రవీణ్ నరేష్ పాల్గొన్నారు.

ఎన్ఎఫ్ఐడబ్ల్యు పట్టణ అధ్యక్షురాలుగా వనిత, కార్యదర్శి లావణ్య ఎన్నిక

నవతెలంగాణ-భూపాలపల్లి

ఎన్ఎఫ్ఐ డబ్ల్యు పట్టణ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు శనివారం జిల్లా కేంద్రంలోని రావినారాయణరెడ్డి భవన్ లో జరిగిన సమావేశంలో పట్టణ అధ్యక్షురాలుగా పుప్పాల వనిత, కార్యదర్శిగా పొన్నగంటి లావణ్యలను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమానికి ఎన్ఎఫ్ఐడబ్ల్యు జిల్లా కార్యదర్శి కోరిమి. సుగుణ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ దేశంలో మహిళలకు రక్షణ లేకుండా పోతుందని, మహిళల పట్ల ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందని అన్నారు. బీజేపీ ఎంపీ భూషణ్ పై మహిళా రెజ్లర్లు పిటిషన్ ఇచ్చినా కూడా పట్టించుకోవడం లేదన్నారు.మహిళా హక్కులకోసం ఎన్.ఎఫ్.ఐ.డబ్ల్యూ పోరాటాల నిర్వహిస్తుందని తెలిపారు. అనంతరం ఎన్ఎఫ్ఐడబ్ల్యు పట్టణ కమిటీని ఎన్నుకున్నారు. పట్టణ అధ్యక్షురాలిగా పుప్పాలవనిత,పట్టణ కార్యదర్శి గా పొనగంటిలావణ్య ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అదేవిధంగా ఉపాధ్యక్షురాలు గా నాగచందన,గొట్టె సుమలత,ఎస్కె.చోటు సహాయ కార్యదర్శులు గా ఆకునూరి మమత, పెద్దమాముల.సంధ్య, పల్లెర్ల రజిత, కోశాది .కారి పోతు గంటి. స్వప్న మొత్తం 41 మంది తో కార్యవర్గం, సమితి సభ్యులను ఎన్నుకున్నట్లు సుగుణ తెలిపారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైనటువంటి పట్టణ అధ్యక్ష కార్యదర్శులు పుప్పాల వనిత, పొనగంటి లావణ్యలు మాట్లాడుతూ భారత మహిళా సమాఖ్య బలోపేతానికి మా వంతు కషి చేస్తామని, మహిళలపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహిస్తామని, మహిళలు అందరినీ చైతన్య పరుస్తామని తెలిపారు.మా మీద నమ్మకం తో మమల్ని ఎన్నుకున్న ఎన్ఎఫ్ఐడబ్ల్యూ నాయకులకు సిపిఐ నాయకులకు వనిత, లావణ్య లు ధన్యవాదాలు తెలిపారు.



కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ విజయం - పేద ప్రజల విజయం

కర్ణాటక ఫలితాలే తెలంగాణలో రిపీట్ అవుతాయి..

రాహుల్ జోడో యాత్ర ఫలితమే ఈ విజయం..

భూపాలపల్లి అంబేడ్కర్ సెంటర్ వద్ద కాంగ్రెస్ సంబరాల్లో

గండ్ర సత్యనారాయణ రావు, అయిత ప్రకాష్ రెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి

కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ విజయం.., అది పేద ప్రజల విజయమని, కర్ణాటక ఫలితాలే రేపు డిసెంబర్ నెలలో తెలంగాణలో కూడా రిపీట్ అవుతాయని టిపిసిసి సభ్యులు, భూపాలపల్లి నియోజకర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. కర్ణాటక ఎన్నికల ఫలితాల్లో విజయం సాధించడంతో కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద కాంగ్రెస్ నాయకులు టపాసులు కాల్చి, మిఠాయిలు తినిపించుకున్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు, భూపాలపల్లి నియోజకర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ గండ్ర సత్యనారాయణ రావు, డిసిసి ప్రెసిడెంట్ అయిత ప్రకాష్ రెడ్డి ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.. విద్వేష పూరిత రాజకీయాలకు కర్ణాటక ప్రజలు చరమగీతం పాడారని తెలిపారు.రాహుల్ గాంధీ చేపట్టిన జోడో యాత్ర తో మార్పు మొదలైందని అన్నారు. రాబోయే అన్ని ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీయే గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు.ఈ సంబరాల్లో పీసీసీ సభ్యులు చల్లూరి మధు, ఐ ఎన్ టి యు సి కేంద్ర కమిటీ ఉపాధ్యక్షుడు పసునూటి రాజేందర్, జిల్లా అధికార ప్రతినిధి అజ్మీర జంపన్న, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంపటి భువనసుందర్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు బట్టు కరుణాకర్, కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్, జిల్లా నాయకులు బుర్ర కొమురయ్య, అంబాల శ్రీనివాస్, పట్టణ కాంగ్రెస్ నాయకులు బేతల్లి మధుకర్ రెడ్డి, పొన్నగంటి శ్రీనివాస్, బొతు రాజేష్, కాగితోజు రమణాచారి, పిప్పాల రాజేందర్, అర్జున్, మహేందర్, రజినీకాంత్ గౌడ్, రంజిత్, హఫీజ్, వెంకీ యాదవ్, సతీష్, నాను తదితరులు ఉన్నారు.

బీజేపీకి గట్టి బుద్ధి చెప్పిన కర్ణాటక ప్రజలు

మంథని ఎమ్మెల్యే శ్రీదర్ బాబు

మల్హర్‌రావు : కులాలు, మతాల పేరుతో దేశ ప్రజల మధ్య చిచ్చుపెడుతున్న బీజేపీకి కర్ణాటక ప్రజలు గట్టి బుద్ధి చెప్పారని జాతీయ కాంగ్రెస్ కార్యదర్శి,మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీదర్ బాబు శనివారం ఒక ప్రకటన పేర్కొన్నారు. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో



కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించిన నేపథ్యంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడితేల రాజయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు సంబురాలు నిర్వహించారు. పటాకులు కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సంద ఎమ్మెల్యే మాట్లాడారు.ప్రజా, కార్మిక, కర్షక వ్యతిరేక పాలన సాగిస్తున్న ప్రధాని మోడీకి కర్ణాటక ప్రజలు చురకలు అంటించారనన్నారు.దేశంలో కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన అనేక ప్రభుత్వ రంగ సంస్థలను బడా పెట్టుబడి దారులకు అప్పనంగా అమ్మేస్తూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న మోడీకి కర్ణాటక ఎన్నికల ఫలితాలతో రాబోయేది గడ్డుకాలమేనన్న విషయాన్ని స్పష్టం చేస్తున్నాయన్నారు.కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్‌జోడో యాత్రతో ప్రజల్లో చైతన్యం వచ్చిందన్నారు.ఇక రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.తెలంగాణలోనూ బీఆర్ఎస్ ప్రభుత్వానికి షాక్ ఇచ్చేందుకు ప్రజలుసిద్ధంగా ఉన్నారన్నారు.మిగులు బడ్జెట్‌తో ఉన్న తెలంగాణను అప్పులపాలు చేసిన కేసీఆర్‌కు ఇక పాలించే అర్హత లేదన్నారు.పేపర్ లీకేజీలతో లక్షలాదిమంది విద్యార్థి నిరుద్యోగ జీవితాలతో ఆటలాడుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే వరంగల్ సభలో చేసి రైతు డిక్లరేషన్, హైదరాబాద్ సరూర్‌నగర్ సభలో చేసిన యూత్ డిక్లరేషన్‌ను అమలు చేస్తామన్నారు.

మహదేవపూర్ : మహదేవపూర్ మండల కేంద్రంలోమాజీ స్పీకర్ శ్రీపాదరావు విగ్రహం వద్దశనివారం సాయంత్రంకాంగ్రెస్ నాయకులు సంబరాలు నిర్వహించారుకర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీఅఖండ మెజార్టీ రావడంతో ముఖ్యంగాఏఐసిసి కార్యదర్శి మంథని ఎమ్మెల్యేదుదిల్ల శ్రీధర్ బాబు ఇన్చార్జి ఉన్నరాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీభారీ మెజార్టీ రావడంతోమహదేవపూర్ కాంగ్రెస్ నాయకులుసంబరాలు జరుపుకున్నారుఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోటరాజబాబుమండల అధ్యక్షులు ఎండి అక్బర్ ఖాన్ యూత్ మండల అధ్యక్షులు అశోక్ఎంపిటిసి



ఆకుతోటకాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యూత్ నాయకులు మైనార్టీ నాయకులు పాల్గొన్నారు

కాటారం : కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో గెలుపొందిన సందర్భంగా శనివారం కాటారం మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల కేంద్రంలోనీ అంబేద్కర్ కూడలిలో సంబరాలు నిర్వహించారు . టపాకాయలు కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ దేశంలో అధికారం చేపడుతుందన్న విషయాన్ని కర్ణాటక ఫలితాలు నీ దర్శనం అన్నారు. రాష్ట్ర దేశ రాజకీయాల్లో అధికార పార్టీలు దురంకాహార పాలనకు ప్రజలు చమర గీతం పాడడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఏఐసీసీ కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుదిల్ల శ్రీధర్ బాబుకి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఇటీవల కాంగ్రెస్ పార్టీ కర్ణాటక రాష్ట్ర ఇంచార్జ్ బాధ్యతలు అప్పగించారు. రెండు నెలల కాల వ్యవధిలో పూర్తిస్థాయిలో కర్ణాటకలో గత ప్రభుత్వాలు చేసిన ప్రజా వ్యతిరేక విధానాలను తెలియజేస్తూ స్థానిక రాష్ట్ర నాయకులను సమన్వయ పరుస్తూ నీతి నిజాయితీ గల అభ్యర్థులను ఎంపిక చేసి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేయడంలో కీలక పాత్ర పోషించి పార్టీ కోసం ఎనలేని కషిచేసిన శ్రీధర్ బాబుకి ఈ ప్రాంత ప్రజల తరపున కతజ్ఞతలు తెలుపుతున్నట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో దేశంలో, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతధ్యం అని అన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే విధంగా ప్రతి ఒక్క కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరు ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి ఆంగోత్ సుగుణ, జిల్లా ప్రధాన కార్యదర్శి కుంభం స్వప్నా రమేష్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చీమల సందీప్, మహిళ మండల అధ్యక్షులు ఎంపిటిసి జాడి మహేశ్వరి రమేష్, సర్పంచ్ లు జంగిలి నరేష్, కోడి రవికుమార్, అంగజాల అశోక్ కుమార్, చీమల రాజు, కొట్టే ప్రభాకర్ పాల్గొన్నారు.

ఆధార్‌కార్డు నవీకరణ కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-మహాదేవపూర్

మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఈనెల 15వ తేదీనసోమవారం ఆధార్ కార్డు నవీకరణ కేంద్రం ప్రారంభిస్తున్నట్లు తహసీల్దార్ మాధవి శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండలంలోని గ్రామాల ప్రజా ప్రతినిధులైన సర్పంచ్ ఎంపీటీసీలు గ్రామపంచాయతీ సెక్రటరీలు గ్రామ ప్రజలను ఆధార్ కార్డు నవీకరించుకునేలా ప్రోత్సహించాలని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పొందేవారు ముందుగా ఆధార్ కార్డు నవీకరణ ప్రక్రియ పూర్తి చేసుకోవాలని తెలిపారు. వివిధ రకాల ప్రభుత్వ పథకాలు పొందేందుకు ఆధార్ కార్డు నవీకరణ ఉపయోగపడుతుందని లేదంటే ప్రభుత్వ పథకాలను పొందడానికి ఇబ్బందులు ఏర్పడి ఆగిపోయే అవకాశం ఉంటుందని వెల్లడించారు.ఆధార్ నవీకరణకు 50 రూపాయల మాత్రమే రుసుము చెల్లించాలని,ఎక్కువ మొత్తంలో డబ్బులు తీసుకుంటే తహసీల్దార్ ఈడీఎం గారికి ఫిర్యాదు చేయాలని తెలిపారు.

కర్ణాటక కాంగ్రెస్ గెలుపుతో సంబరాలు

నవతెలంగాణ-గణపురం

తెలంగాణలో కర్ణాటక తరహా ఫలితాలు రావడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు రేపాక రాజేందర్ వైస్ ఎంపీపీ అశోక్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి దూడపాక శంకర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. కేంద్రంలో మతోన్మాద శక్తులను ప్రోత్సహిస్తూ మతం పేరిట, కులం పేరిట రాజకీయం చేస్తూ పబ్బం గడుపుతున్నారన్నారు. తెలంగాణలో కూడా.ఈ తరహా ఫలితాలు వస్తాయి అన్నారు. ఈ కార్యక్రమంలో లి ప్రజా ప్రతినిధులు అన్ని గ్రామాల అధ్యక్షులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



బీపీ మండల్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి తరలిరండి

నవతెలంగాణ-మల్హర్‌రావు

బీసీల అభ్యున్నతికి,రిజర్వేషన్ కోసం కృషి చేసిన పితామహుడు మాన్యశ్రీ బిందెశ్వర ప్రసాద్ మండల్ విగ్రహావిష్కరణ పుట్ట లింగమ్మ ట్రస్టు ఆధ్వర్యంలో ఉంటుందని 8 కార్యక్రమానికి ప్రజలు అధిక సంఖ్యలో తరలి రావాలని బిఆర్ఎస్ నాయకులు పిలుపునిచ్చారు.శనివారం మండల కేంద్రమైన తాడిచెర్లలో విగ్రవిష్కరణ పోస్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడారు.తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా తొలిసారిగా మంథనిలో మొట్టమొదటి సారిగా పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మదు అధ్వర్యంలో బిపి మండల్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం చేయట్టడం చారిత్రత్మాక నిర్ణయమన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాఘవ రెడ్డి,పిఏసిఎస్ ఛైర్మెన్ మల్క సూర్యప్రకాష్ రావు, రైతు బంధు సమితి మండల అధ్యక్షులు గోనె శ్రీనివాస్ రావు, మండల బిసి సెల్ అధ్యక్షులు గుమ్మడి రవి,బిఆర్ఎస్ నాయకులు రామరావు, కోట రవి గౌడ్, వాల యాదగిరి రావు,తాడిచర్ల సర్పంచ్ సత్యనారాయణ మరియు మండల అధికార ప్రతినిధి మరియు కాళేశ్వరం దేవస్థానం డైరెక్టర్ బండి రాజయ్య, మండల ప్రధాన కార్యదర్శి భుడిద మల్లేష్ మంథని మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు సమ్మయ్య నాయక్, రాజేశ్వర్ రావు,మండల ఉపాధ్యక్షులు మెడగని సాంబయ్య గౌడ్, గ్రామ కమిటీ అధ్యక్షులు మధు సుధన్ రావు,నాయకులు మాజీ సింగిల్ విండో డైరెక్టర్ లక్ష్మణ్,బాపు తాండ్ర మల్లేష్, మంథని సమ్మయ్య, రాజు,వివిధ గ్రామాల అధ్యక్షులు పురుషోత్తం రావు, నార రమేష్ పాల్గొన్నారు.

బి పి మండల్ విగ్రహ ఆవిష్కరణ గోడ పత్రిక ఆవిష్కరణ

మహాదేవపూర్ : మండల కేంద్రము లో బి ఆర్ ఎస్ పార్టీ మంథని నియోజక వర్గం ఇంఛార్జి పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ భూపాలపల్లి జడ్పీ చేర్ పర్సన్ జక్కు శ్రీ హర్షిని రాకేష్ గార్ల ఆదేశాల మేరకు ఈనెల 16 వ తేదీన పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బీసీ హక్కుల కోసం పోరాటం చేసిన సంఘసంస్కర్త బీపీ మండల్ గారి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం సంబంధించిన



గోడ పత్రికను బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కాళేశ్వరం దేవస్థానం చైర్మన్ లింగంపల్లి శ్రీనివాస్ రావు గారి ఆధ్వర్యంలో శనివారం మహాదేవపూర్ మండల కేంద్రంలో ఆవిష్కరించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ కార్యక్రమాన్ని ఎస్ ఎస్టీ బీసీ మైనార్టీ అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మహాదేవపూర్ సర్పంచ్ శ్రీపతి బాపు, పీఏసీఎస్ చైర్మన్ చల్ల తిరుపతి రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పెండ్యాల మమత మనోహర్, బి ఆర్ ఎస్ పార్టీ మంథని నియోజక వర్గం ఇంఛార్జి కేదారీ గీత , జిల్లా గ్రంధాలయ సంస్థ డైరెక్టర్ వెన్నంపల్లి మహేష్, యూత్ మండల అధ్యక్షులు అలిం ఖాన్, నియోజక వర్గ యూత్ ప్రధాన కార్యదర్శి మెరుగు శేఖర్, బీసీ సెల్ మండల అధ్యక్షులు కారెంగుల బాపు రావు, ఎస్ సి సెల్ మండల అధ్యక్షులు జక్కయ్య, మహిళ అధ్యక్షురాలు ఒడేటి స్వప్న, సీనియర్ నాయకులు అన్కరి ప్రకాష్, పెండ్యాల మనోహర్, పోత వెంకటస్వామి,సోషల్ మీడియా ఇంఛార్జి దబ్బేటరవీందర్, సాయిబాబా ఆలయం చేర్మెన్ మెరుగు లక్ష్మణ్, పట్టణ యూత్ అధ్యక్షులు రేవెల్లి రాజశేఖర్ యూత్ ఆర్గనైజర్ చిలుక రమేష్, సీనియర్ నాయకులు ఎండీ అక్రమ్, చాకినరపు చంద్, ధర్మయ్య,తలారి గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

బొమ్మాపూర్ వద్ద వాహన తనిఖీలు

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలం బొమ్మపూర్ క్రాస్ రోడ్ వద్ద శనివారం సాయంత్రం ఎస్సై భవాని సేన ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు చేపట్టారుఈ సందర్భంగా సరిఅయిన ధ్రువీకరణ ఈ సందర్భంగా సరి అయిన ధ్రువీకరణ పత్రాలు లేని వాహన దారులకు జరిమానా విధించిఅనుమానితులను ప్రశ్నించి వదిలి పెట్టారు. ప్రతి డ్రైవర్‌కు లైసెన్స్ ఉండాలనిప్రతి వాహనాలకు సరైన ధ్రువీకరణ పత్రాలు ఉండాలనిఎస్ఐ ఆదేశించారు.

లేని పక్షంలోజరినమ విధించడం జరుగుతుంది అని పేర్కొన్నారు. వాహనాల తనిఖీలు సివిల్ సిఆర్పిఎఫ్ పోలీసులు ఉన్నారు.





గ్రామ ప్రగతికి సోపానం..పరిశుభ్రత, పారిశుధ్యం

మహాదేవపూర్ సర్పంచ్ శ్రీపతిబాపు

నవతెలంగాణ-మహాదేవపూర్

మండల కేంద్రంలో సర్పంచ్ శ్రీపతిబాపు స్వీయ పర్యవేక్షణలో "పరిశుభ్రతపై ప్రజా పరివర్తన" కోరుతూ చేపడుతున్న పరిసరాల శుభ్రం కార్యక్రమం శనివారంతొమ్మిదో రోజుకు చేరింది.పోత వాడ జేగారి మధునమ్మ ఇంటి నుండి గొల్ల పెద్దన్న ఇంటివరకు పరిసరాలు శుభ్రం చేయడం జరిగింది.పరిశుభ్రత యే మా ప్రథమ కర్తవ్యంగా పారిశుధ్యంలో గ్రామాన్ని ప్రగతిపథంలో నడిపిస్తున్నా మని సర్పంచ్ శ్రీపతిబాపు అన్నారు. ఇంటిలోని వ్యర్థాలను చెత్త బుట్టలోనే వేస్తా మని గ్రామ ప్రజలుగా మాట ఇవ్వాలని అన్నారు. డ్రైనేజీలో, రోడ్డుపై చెత్త వేయడం నేరమని పర్యావరణానికి హాని చేయద్దని,పరిసరాల శుభ్రత పాటించ డం మనందరి బాధ్యత కావాలని అన్నారు. మహాదేవపూర్ ను స్వచ్ఛ గ్రామం చే యాలన్న మా ఆశ,ప్రజల ఆశయం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సఫా యి కార్మికులు,గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

గణపురం సర్పంచ్ తల్లి మృతి

పరామర్శించిన ఎమ్మెల్యే గండ్ర

నవతెలంగాణ-గణపురం

గణపురం మేజర్ గ్రామపంచా యతీ సర్పంచ్ నారగాని దేవేం దర్ గౌడ్ తల్లి నారగాని లక్ష్మి శనివారం మృతిచెం దగా మృతుని కుటుంబా న్ని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పరామర్శించారు పరామర్శించిన వారిలో సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు పొట్ల నగేష్ ఎంపిటిసి మోటపోతుల శివ శంకర్ గౌడ్ బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు పోలుసాని లక్ష్మీనరసింహారావు ఉప సర్పంచ్ అశోక్ నాయకులు పరామర్శించారు.




నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే శంకర్‌నాయక్


నవతెలంగాణ-కేసముద్రం రూరల్



కేసముద్రం మండల కేంద్రంలోని హరిహర గార్డెన్స్‌లో కేసముద్రం స్టేషన్ ఉప సర్పంచ్ ముత్యాల నాగమణి-శివకుమార్ కూతురి వివాహానికి మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర నాయక్ హాజరై పట్టు వస్త్రాలు అందజేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం ఎంపిపి ఓలం చంద్ర మోహన్, జెడ్పీటీసీ రావుల శ్రీనాథ్ రెడ్డి, సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు మాదారపు సత్యనారాయణ రావు, మండల భారాస అధ్యక్షుడు మహమ్మద్ నజీర్ అహ్మద్, కార్యదర్శి కముటం శ్రీనివాస్, స్థానిక భారాస నాయకులు తదితరులు పాల్గొన్నారు.







ముదిరాజ్‌లు వలకు చిక్కిన పది కిలోల చేప

నవతెలంగాణ-కేసముద్రం రూరల్



మండలంలోని కలవల గ్రామ పెద్ద చెరువులో ఒక్కొక్క చేప సుమారు 10 కేజీల పైన ఉండటంతో మత్స్యకారులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం నాయకుడు లింగాల పిచ్చయ్య మాట్లాడుతూ మిషన్ కాకతీయ ద్వారాచెరువుల నీటి నిల్వసామర్థ్యం పెంచడం, కాలువల ద్వారా నీరు విడుదల చేయడం మూలంగా వేసవికాలంలోనూ చెరువులు నీటితో కలకలలాడుతున్నాయన్నారు. ప్రభుత్వం ఉచితంగా చాపలను అందించడం, చెరువులలో నీరు అధికంగా ఉండటం మూలంగా చేపలు ఎక్కువ సైజు పెరుగుతున్నాయని గ్రామస్తులు లింగాల పిచ్చయ్య, దేగల యాదగిరి, దొనికని వెంకన్న, నల్ల మాస శీను , కొంతం శ్రీనివాస్, రాము తెలిపారు.

వేసవి శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

డీఈవో రామారావు

నవతెలంగాణ-తొర్రూరు



విద్యార్థులు వేసవి శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు అన్నారు. శనివారం స్థానిక వందేమాతరం ఫౌండేషన్‌లో నిర్వహిస్తున్న వేసవి సంస్కార సాధన శిబిరంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ స్క్రీనింగ్ టెస్ట్ తర్వాత వందేమాతరం ఫౌండేషన్ కు కేవలం 100 మందే సెలెక్ట్ అవుతారని ఆ వంద మందిలో మీరు ఉండేలా అన్ని విధాలుగా ప్రయత్నించాలని ఆయన కోరారు. ఇక్కడ ఉన్నన్ని రోజులు మీకు ఏది అనిపిస్తే అది చేసేయండి అని తెలిపారు. ఆడాలనిపిస్తే ఆడండి, పాడాలనిపిస్తే పాడండి, చదవాలనిపిస్తే చదవండి.. ఏమి నేర్చుకోవాలనుకున్న ఈ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బుచ్చయ్య, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు బివి రావు, తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీ నర్సులకు యూనిఫామ్ పంపిణీ



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కరోన పరిస్థితుల్లో సమాజంలో ఎంతో మంది ప్రాణాలు కాపాడిన మానవ రూప దేవతలని సమ్మిగౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ అన్నారు. శనివారం ఉదయం కేసముద్రం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కేసముద్రం, ఇనుగుర్తి పి హెచ్‌సి నర్సులకు అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా యూనిఫామ్‌లు అందజేశారు. ఈ సందర్భంగా భారాస నాయకులు, గోపా డివిజన్ అధ్యక్షులు సమ్మిగౌడ్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య సంరక్షణలో నర్సులు తమ ప్రాణాలను సైతం లెక్క చేయక ఏ జబ్బులతో వచ్చిన తన కుటుంబ సభ్యులుగా భావిస్తూ రోగులకు సేవలను అందిస్తారని నర్సులు చేసే సేవలను కొనియాడారు. అలాంటి నర్సులకు సమ్మిగౌడ్ ఫౌండేషన్ తరుపున యూనిఫామ్‌లు అందజేయడం అదృష్టంగా భావిస్తున్నామని, తోబుట్టులకు అందించినంత ఆనందంగా ఉందని సమ్మిగౌడ్ అన్నారు. ఎమ్ఎల్‌హెచ్‌పి డాక్టర్‌లు సంధ్య, మౌనికలు మాట్లాడుతూ సిస్టర్‌లు ఆసుపత్రికి వచ్చే పేషంట్‌లను తమ తల్లి, తండ్రులుగా భావించి సేవాలందిస్తారని అభినందించారు. ఏఎన్ఎం కవిత మాట్లాడుతూ మా సేవల్ని గుర్తించినందుకు సంతృప్తి వ్యక్తం చేస్తూ పల్లె దావఖానలల్లో, మౌలిక సదుపాయాల కృషికి తోడ్పడాలని సమ్మిగౌడ్‌ను కోరగా స్పందించిన సమ్మిగౌడ్ ఆ దిశగా సమ్మిగౌడ్ ఫౌండేషన్ నిరంతరం అందుబాటులో ఉంటుందని, ఎల్లవేళలా సమాజ కృషికి సిద్ధంగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు దామరకొండ ప్రవీణ్,భారాస మండల నాయకులు కొమ్ము రాహుల్,కూటికంటి మధు, శాగంటి రాము, మోడెం రాజు, బీర్రు వెంకన్న,బి.సి సంఘం జిల్లా కార్యదర్శి గునిగంటి అశోక్, సామల నర్సయ్య, సమ్మిగౌడ్ ఫౌండేషన్ సభ్యులు నాగేల్లి దాసు,వాంకుడొత్ రాజా, చీకటి ప్రశాంత్, గడిపెల్లి వెంకట్, పరికి పండ్ల అశోక్, పెద్దగోని వెంకటేశ్వర్లులతో పాటు కేసముద్రం, ఇనుగుర్తి నర్సులు ప్రియాంక, కవిత, కళావతి, శ్యామల, రాణి, మంజుల, జయమ్మ యాకమ్మ, స్నేహలత, ప్రేమలత, కోమలత, సుప్రియ, శ్రీలత, భాగ్యమ్మ, సంధ్య, సూపర్ వైజర్ జనార్ధన చారిలు పాల్గొన్నారు.


వాహన ప్రమాణాలు పాటించాలి : ఎస్ఐ



నవతెలంగాణ-ములుగు/వెంకటాపూర్

ములుగు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు రోజు వారి వాహన తనిఖీలో భాగంగా వెంకటాపూర్ ఎస్సై తాజొద్దిన్ శనివారం ఉదయం బూర్గుపేట గ్రామం, లక్ష్మీదేవి పేట గ్రామంలో ముమ్మరంగా వాహనాలను తనిఖీ చేశారు. బూర్గుపేట గ్రామ ప్రజలతో ఎస్ఐ వెంకటాపూర్ తాజుద్దీన్ మాట్లాడుతూ ఎవరూ కూడా కొత్త వ్యక్తులకు ఆశ్రయం కల్పించవద్దని కోయ గుంపులో ఉన్న ప్రజలతో కలివిడిగా ఉంటూ, కొత్త వ్యక్తులు, అనుమానితులు సంచరిస్తున్నట్లయితే జిల్లా ఎస్పికి, 8712670100 ఓఎస్డికి, 8712670101 దగ్గరలోని పోలీస్‌స్టేషన్ గాని, డయల్ 100కు గాని సమాచారం ఇవ్వవలసిందిగా ఎస్ఐ తెలిపారు. గ్రామ కూడలిలో సిసి కెమెరాలను గ్రామంలో పెట్టించుకోవాల్సిందిగా సూచించారు. వాహన తనిఖీలో భాగంగా లక్ష్మీ దేవిపేట గ్రామ అంబేద్కర్ సెంటర్ కూడలిలో వాహనాలను ఆపి సరైన పత్రాలు, నెయిర్ ప్లేట్ లేని వాహనాలను, హెల్మెట్ ధరించని వాహన దారులను ఆపి చలాన్లు విధించారు. హెల్మెట్ యొక్క ప్రాముఖ్యత సీసీ కెమెరాల ప్రాముఖ్యత, సైబర్ క్రమ్ గురించి అవగాహన కల్పించారు. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని 50 మంది వాహనదారులతో ప్రమాణం చేయించారు. ఈ వాహన తనిఖీలో భాగంగా సివిల్ పోలీస్‌లు, టీఎస్ఎస్పి పోలీసులు పాల్గొన్నారు.

పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే హరిప్రియ



నవతెలంగాణ-బయ్యారం

మండలంలోని పలు కార్యక్రమాల్లో శనివారం ఇల్లందు ఎమ్మెల్యే భానోత్ హరిప్రియ నాయక్ పాల్గొన్నారు. మండలంలోని వెంకట్రాంపురం గ్రామ పంచాయతీలోని సంగ్యాతండ గ్రామంలో శ్రీ ఆంజనేయస్వామి, బొడ్రాయి, ముత్యాలమ్మ తల్లి ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొని ప్రతిష్టాపన దేవతలను దర్శించుకొని మహిళలతో కలిసి నృత్యాలు చేశారు. మండలంలోని ఉప్పలపాడు గ్రామ పంచాయతీలోని నాగారం తండాకు చెందిన బోడ వీరన్న-స్వరూప కుమార్తె చెవులు కుట్టు వేడుకలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. మండలంలోని బాలాజీపేట గ్రామపంచాయతీ సర్పంచ్ వాంగుడోత్ జగన్-గమ్మి కుమారుడు వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేశారు. బాలాజీ పేట గ్రామపంచాయతీ ప్రశాంత్ నగర్ తండాకు చెందిన భూక్య గ్యామ కుమారుడి వివాహ శుభకార్యంలో పాల్గొని నూతన వధూవరులను ఎమ్మెల్యే హరిప్రియ ఆశీర్వదించారు.

పిడుగుపాటుకు మృతి చెందిన వ్యక్తి కుటుంబానికి పరామర్శ

మండలంలోని ఉప్పలపాడు గ్రామ పంచాయతీలోని గొల్లగూడెం గ్రామానికి చెందిన చేబెల్లి వెంకన్న ఇటీవలే అకాల వర్షాల వల్ల పిడుగు పడి మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే బానోత్ హరిప్రియహరిసింగ్ నాయక్ శనివారం వారి స్వగృహానికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం ఉన్నత అధికారులతో మాట్లాడి ప్రభుత్వం నుంచి వెంకన్న కుటుంబానికి రావాల్సిన ఆర్థిక సహాయం అందజేసేందుకు అధికారులు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు, వైస్ ఎంపీపీ తాత గణేష్, సొసైటీ వైస్ చైర్మన్ గంగుల సత్యనారాయణ, బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షులు బానోతు లక్ష్మణ్‌నాయక్, యూత్ మండల ఉపాధ్యక్షులు రేపాకుల వెంకన్న, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు ఇస్లావత్ వీరన్న, ధరావత్ శివాజీ తదితరులు పాల్గొన్నారు.

కర్ణాటక గెలుపుతో కాంగ్రెస్‌లో సంబరాలు









నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజార్టీతో గెలుపొందిన కారణంగా స్థానిక కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నెహ్రూ పార్క్ నుండి బస్టాండ్ వరకు టపాసులు పేలుస్తూ సీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. మాజీ ఎమ్మెల్యే టీపీసీసీ సభ్యులు ప్రతాపరెడ్డి నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో చిటాకోడూరు పిఎసిసి డైరెక్టర్ వంగాల మల్లారెడ్డి, జిల్లాల సిద్ధారెడ్డి, గంగం నరసింహారెడ్డి, పట్టణ కిసాన్ అధ్యక్షులు మోడ్డ శ్రీనివాస్, సీనియర్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కర్ణాటక మాత్రమే పరిమితం గెలుపు కాదని రాజకీయాల్లో పెనుమార్పులకు గెలుస్తుందని సింగిల్ విండో మాజీ చైర్మన్ జిల్లాల సిద్ధారెడ్డి చిన్నకోడూరు పిఎసిఎస్ డైరెక్టర్ రంగాల మల్లారెడ్డి, సంఘం నరసింహారెడ్డి, మోటి శ్రీనివాస్, లింగాల నర్సిరెడ్డి, బుట్టా నర్సింగరావు తదితరులు మాట్లాడారు. కర్ణాటక గెలుపుతో దేశంలోనే పెను మార్పులు వస్తాయని దేశంలో అతిపెద్ద పార్టీ కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం రాబోతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో తొమ్మిదో వార్డు కౌన్సిలర్ ముస్తాల చందర్, పిట్టల సతీష్, ఆకుల లక్ష్మయ్య, మల్లేష్ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్ తదితరులు పాల్గొన్నారు.

కేసముద్రం రూరల్ : మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కర్ణాటక రాష్ట్రంలో 136 సీట్లతో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తున్న సందర్భంగా స్థానిక అంబేద్కర్ సెంటర్ నందు బాణాసంచా పేల్చి మిఠాయిలు పంచి మండల కాంగ్రెస్ నాయకులందరూ సంబరాలు చేసుకోవడం జరిగింది.ఈసందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు అంబటి మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ అత్యధిక స్థానాలు గెలిపించిన ప్రజలందరికీ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు గతంలో ప్రియతమ నాయకులు కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు రాహుల్ గాంధీ చేపట్టిన జోడోయాత్ర ఫలితమే అని చెప్పడంలో అతిశయోక్తి లేదు. రాహుల్ గాంధీ వరంగల్‌లో రైతు డిక్లరేషన్, ప్రియాంక గాంధీ సరూర్‌నగర్‌లో నిరుద్యోగ భరోసా సభ ఈ విధంగా అన్ని వర్గాలను సమన్వయం చేస్తూ కాంగ్రెస్ రాష్ట్రంలో పేద ప్రజల వెన్నంటి ఉండడం రాబోయే కాలంలో కచ్చితంగా కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు తోట వెంకన్న, సింగిల్ విండో వైస్ చైర్మన్ అల్లం నాగేశ్వరరావు, ఎస్సీ సెల్ జిల్లా నాయకులు సత్యానందం, ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు బాలు నాయక్, బ్లాక్.కాంగ్రెస్ నాయకులు అయ్యూబ్, ఖాన్, కూరెల్లి సతీష్, ఎల్లగౌడ్, సబ్‌స్టేషన్ సర్పంచ్ గుగులోతు వెంకన్న, దనసరి ఉపసర్పంచ్ చిన్న వెంకన్న, యూత్ కాంగ్రెస్ నాయకులు అల్లం గణేష్, షేక్ ముజ్జు,గొల్లపల్లి మహేందర్, పరంకుశం శ్రీహరి, తోట సుధాకర్, గండి శ్రీనివాస్, కళ్లెం శ్రీనివాస్ రెడ్డి, సామ సుధాకర్ రెడ్డి, గండి శ్రీనివాస్, గంట బాలకష్టారెడ్డి, ఎండి తాజుద్దీన్,మాసాడి శ్రీనివాస్, కీర్తి సురేందర్, గంట బాలకృష్ణారెడ్డి, భూక్య మల్సూర్, చందు, లింగాల నేతాజీ, జాటోత్ రమేష్, గుగులోత్, రాము, గుండు గోపాల్, నూకల వెంకటేశ్వర్లు, అయిత సారయ్య, రాజులపాటి మల్లయ్య, గాదె శ్రీనివాస్ పాల్గొన్నారు.

తొర్రూరు : కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ విజయం చారిత్రాత్మకమని కాంగ్రెస్ తొర్రూరు మండల, పట్టణ అధ్యక్షులు చెవిటి సధాకర్, సోమ రాజశేఖర్‌లు అన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ భారీ విజయం సాధించి అధికారంలోకి వచ్చిన సందర్భంగా డివిజన్ కేంద్రంలోని స్థానిక గాంధీ సెంటర్ లో శనివారం బాణా సంచనాలు కాల్చి మిఠాయిలు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడారు. కర్ణాటకలో బిజెపికి ప్రజలు గట్టి బుద్ధి చెప్పారని, తెలంగాణలో కేసీఆర్‌కు ఇదే గతి పడుతుందన్నారు. కేంద్రంలోనూ రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు. బీజేపీకి కర్ణాటక ప్రజలు గట్టి బుద్ధి చెప్పారని అన్నారు. రాబోయే ఎన్నికల్లోనూ కాంగ్రెస్ విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలోనూ బీఆర్ఎస్ ప్రభుత్వానికి షాక్ ఇచ్చేందుకు ప్రజలుసిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు చిత్తలూరి శ్రీనివాస్ గౌడ్, ఓబీసీ మండలాధ్యక్షుడు దీకొండ శ్రీనివాస్, తునం శ్రవణ్ కుమార్, ఎస్టీసెల్ మండల అధ్యక్షుడు దేవేందర్ నాయక్, నాయకులు బిజ్జాల వరప్రసాద్, బోలగాని శ్రీనివాస్ గౌడ్. మొగుళ్ల లింగన్నగౌడ్, రాంపల్లి రవి,గిరి, మాచర్ల అరవింద్, నల్లమాస వీరబాబు, సురేందర్,రాజ్ కుమార్,అన్వేష్ గౌడ్, చింటూ, గణేష్, మురళి, సాగర్, మహేష్, మేకల రామ్మూర్తి, శ్రీకాంత్, సాయి, ఫరూక్ పాల్గొన్నారు.

ములుగు : కాంగ్రెస్ విజయం సాధించిన సందర్భంగా ములుగు పట్టణంలో టపాసులు కాల్చి కార్యకర్తలతో కలిసి కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత, ఎమ్మెల్యే సీతక్క సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టడం సంతోషదాయకం అని నియంతత్వ పోకడలతో దేశాన్ని పాలిస్తున్న బిజెపి ప్రజలు బుద్ధి చెప్పారని అన్నారు. కులాల మధ్య మతాల మధ్య చిచ్చు పెడుతూ రాజకీయ పబ్బం గడుపుతున్న బిజెపికి కర్ణాటక తీర్పు గుణపాఠం అని, కాంగ్రెస్ అంటేనే పేదల పక్షాన నిలబడి కొట్లడే పార్టీ అని కర్ణాటక గెలుపు రాబోయే రోజుల్లో తెలంగాణలో పునరావృతం అవుతుందని అన్నారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీనీ ప్రజలు ఆదరించాలని, ఆశీర్వదించాలని కోరారు. అనంతరం కార్యకర్తలతో కలిసి కేకే కట్ చేసి కర్ణాటక ప్రజలకు ఎమ్మెల్యే సీతక్క శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి పైడాకుల అశోక్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నియోజక వర్గ కో ఆర్డినేటర్ గొల్లపెల్లి రాజేందర్‌గౌడ్,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవి చందర్, మండల అధ్యక్షులు ఎండీ చాంద్ పాషా, వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఆకు తోట చంద్రమౌళి, నల్లేల భరత్ కుమార్,సహకార సంఘం చైర్మన్ బొక్క సత్తి రెడ్డి,వైస్ చైర్మన్ మర్రి రాజు, పట్టణ అధ్యక్షులు వంగ రవి, యాదవ్, చింతనిప్పుల భిక్షపతి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మట్టేవాడ తిరుపతి, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు షకీల్, ఎంపీటీసీ మవురపు తిరుపతిరెడ్డి, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు మామిడి శెట్టి కోటి, సర్పంచ్ ఎండీ అహ్మద్ పాషా,మాజీ సహకార సంఘం చైర్మన్ కునురు అశోక్ గౌడ్,మాజీ సర్పంచ్ మూసినపెల్లి కుమార్‌గౌడ్,మండల ఉపాధ్యక్షులు ఆర్షమ్ రఘు, కోంగరి నరేందర్,కిసాన్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి శంకరయ్య, యాసం రవి, కుమార్, గ్రామ కమిటీ అధ్యక్షులు రాజన్న, బొడ రఘు, సతీష్, మైనార్టీ సెల్ జిల్లా కార్యదర్శి ఎండీ ఆజ్జు, మాజీ సర్పంచ్ జన్ను రవి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి వంశీకృష్ణ,ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు దేవ్‌సింగ్, సహకార సంఘం డైరెక్టర్‌లు భాగ్య, రమేష్, బొయిని రాజు, బొడ సతీష్, ఓడ రాజు, యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షులు వసంత శ్రీనివాస్,వర్కింగ్ కమిటీ అధ్యక్షులు గద్దల నవీన్, పట్టణఅధ్యక్షులు లక్కీ,ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు చెల వినయ్, హజి, జాఫర్, కుతుబుద్దిన్,చంద్,శ్రీధర్,అనీల్,సాంబయ్య,రవీందర్ పాల్గొన్నారు.

ఐచ్చన్నపేట: కర్ణాటక ప్రజలలాగానే తెలంగాణ ప్రజల మనసు మారుతుందని స్టేట్‌కాంగ్రెస్ కోఆర్డినేటర్ నిడిగొండ శ్రీనివాస్ అన్నారు. శనివారం కర్ణాటకలో కాంగ్రెస్ అఖండ విజయంతో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వంచ వెంకట్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య, పొచ్చన్నపేట సర్పంచ్ గట్టు మంజుల మల్లేష్‌ల ఆధ్వర్యంలో ఐచ్చన్నపేటలో సంబురాలు చేసుకున్నారు.ముఖ్య అతిదులుగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఇది కర్ణాటక ప్రజల విజయం అని ఇక నుండి బీజేపీ ఆటలు సాగవు వచ్చే ప్రభుత్వం కాంగ్రెస్ దేనని అన్నారు. ఎలాగైతే కర్ణాటక అవినీ తిని ఇంటి ఇంటికి తీసుకుపోయారో తెలంగాణలో కూడా లక్ష కోట్ల అవినీతిని ఇంటి ఇంటికి చేరే విధంగా చెప్పి అవి నీతి ప్రభుత్వంని పారదోలుతామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ సెల్ వైస్ చైర్మన్ చెరుకూరి శ్రీనివాస్, ప్రచార కార్యదర్శి జంగిలి స్వామి, కోశాధికారి దేవరకొండ రమేష్, బీసీ సెల్ అధ్యక్షుడు దాచేపల్లి నర్సింగరావు, ఎస్సీసెల్ అధ్య క్షుడు నల్ల మహేందర్, టౌన్ ఉపాధ్యాక్షులు దాచేపల్లి రాజయ్య కార్యదర్శిలు అవధూత శ్రీనివాస్, అరుకల శ్రీనివాస్, కొయ్యడా శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు గార్లపాటి మహిపాల్‌రెడ్డి, రాజేష్ కన్నా, సోషల్ మీడియా కన్వీనర్ కవ్వం రాజీ రెడ్డి కన్నా, ఈదుల కంటి వెంకట్ రెడ్డి, బొమ్మేన రాజయ్య, చిక్కుడు మల్లేష్, నీల మల్లేష్, బోడ బట్ల ఐలయ్య, బండారు మల్లయ్య, చిలుక ప్రవీణ్, అంజి గౌడ్, కొరకుల రవి, వడ్డేపల్లి వెంకట్ రెడ్డి, బాల్ రెడ్డి, గొర్ల అబ్బులు పాల్గొన్నారు.

గూడూరు : కర్ణాటకలో కాంగ్రెస్ గెలుపు సందర్భంగా మండల యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ చేపట్టి బాణాసంచా పేల్చి స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నునావత్ రమేష్ నాయక్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి స్వామి, రాష్ట్ర మైనార్టీ సెల్ నాయకులు ఎండి యాకూబ్‌పాషా,మండల సీనియర్ నాయకులు బుడిగెసతీష్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చంటిస్వామి, పడమటితండా సర్పంచ్ హుస్సేని బాలు నాయక్, రాములు తండా సర్పంచ్, సుగుణ లక్ష్మణ్ నాయక్, బ్రాహ్మణపల్లి సర్పంచ్, పూనం యాకయ్య, గూడూరు ఉపసర్పంచ్ శివరాత్రి సంపత్, గూడూరు గ్రామ పార్టీ అధ్యక్షులు ఎండి రసూల్, సిటీ యూత్ అధ్యక్షులు మండల మల్లేష్, గాజుల గట్టు ఉపసర్పంచ్ ఎలికట్ల వెంకన్న, గూడూరు గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ఎలమండల శ్రీనివాస్, గూడూరు వార్డ్ మెంబర్లు రాసమల్ల యాకయ్య, వాంకుడోత్ కొమ్ములు గోపగాని యాదగిరి, మండల సుధాకర్ పాల్గొన్నారు.

బయ్యారం : కర్ణాటకలో కాంగ్రెస్ చారిత్రాత్మక ఘన విజయం సాధించిన సందర్భంగా మండల కేంద్రంలో కాంగ్రెస్ సత్తుపల్లి కోఆర్డినేటర్, మాజీ మండల అధ్యక్షులు వడ్లమూడి సురేష్ ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు కొత్తపేటలో ర్యాలీనిర్వహించి, బాణా సంచాకాల్చి, కాంగ్రెస్ శ్రేణులకు, ప్రజలకు స్వీట్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఈ విజయం ముమ్మాటికి రాహుల్ గాంధీ భారత్ జోడో పాదయాత్ర వల్లే సిద్ధించిందని ఆయన తెలిపారు. ఘనవిజయానికి పాటుపడిన కెపిసిసి చీఫ్ డీకే శివకుమార్, కర్ణాటక సిఎల్‌పి నేత సిద్ద రామయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. ఇదే విధంగా తెలంగాణలో కూడా అవినీతి పరిపాలన సాగిస్తున్న బిఆర్ఎస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్తారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలిచేలా ఎఐసిసి, టిపిసిసి ప్రకటించిన రైతు, నిరుద్యోగ డిక్లరేషన్‌ను, రాహుల్ గాంధీ భారత్ జోడో పాదయాత్రలో ఇచ్చిన ప్రతీ హామీని గడప గడపకు చేర వేసి కాంగ్రెస్ గెలుపుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసి డెంట్ గోగినేని సీతారామయ్య గ్రామ శాఖ అధ్యక్షుడు గంగావతి రవి, తీగల వెంకటయ్య గ్రామ కార్యదర్శి రామ్మూర్తి, వీసం భద్రయ్య, లక్ష్మ, జార సాగర్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దవంగర : రాష్ట్రంలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని ఆపార్టీ మండలాధ్యక్షుడు ముద్దసాని సురేష్ ధీమా వ్యక్తం చేశారు. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ అఖండ మెజార్టీ సాధించడంతో పార్టీ శ్రేణులు శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలోసంబరాలు జరుపుకున్నారు. బాణా సంచా పేల్చి, స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ కర్ణాటక ప్రజలు బీజేపీకి తగిన గుణపాఠం చెప్పారన్నారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అనపురం శ్రీను, మండల ఉపాధ్యక్షుడు రంగు మురళి, దుంపల కుమారస్వామి, బీసీ సెల్ మండల అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్,ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు సీతారాం నాయక్, యూత్ పట్టణ అధ్యక్షుడు అనపురం వినోద్, ప్రధాన కార్యదర్శి శ్రీనాథ్, ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడు సంపత్, చెరుకు సత్యం, వేణు, ఓరుగంటి సతీష్, రవి, రమేష్, చిరంజీవి, లచ్చిరాం, రమేష్, రామ్ చరణ్, ధర్మారపు వెంకన్న, ఆవుల మ హేష్, అబ్దుల్లా పాల్గొన్నారు.

పాలకుర్తి : కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం సాధించడం దేశానికే మలుపుగా మారిందని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ అన్నారు. కర్ణాటక ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడంతో శనివారం పాలకుర్తిలో కాంగ్రెస్ శ్రేణులు రెండుగ్రూపులుగా విడిపోయి వేర్వేరుగా ర్యాలీ నిర్వహించి, టపాకాయలు పేలుస్తూ స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్‌తో కలిసి ఆయన మాట్లాడుతూ కర్ణాటక ప్రజలు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి గుణపాఠం చెప్పారని అన్నారు. అదే స్పూర్తితో తెలంగాణ ప్రజలు తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు పట్టం కడతారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షులు చక్రాల రఘు,రాష్ట్ర సేవాదళ్ ఆర్గనైజర్ గుగ్గిళ్ల ఆదినారాయణ, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు జలగం కుమార్,జిల్లా కార్యదర్శి కారుపోతుల శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మాదాస్ హరీష్, బీసీ సెల్ మండల అధ్యక్షులు బైకానీ ఐలేష్, ఎస్సీ సేల్ మండల అధ్యక్షులు గాదేపాక భాస్కర్, ఎస్టిసెల్ మండల అధ్యక్షులు లావుడ్యా భాస్కర్ నాయక్, ముత్తారం ఎంపీటీసీ బొమ్మగాని మానస భాస్కర్, బమ్మెర సర్పంచ్ జలగం నాగభూషణం,మండల నాయకులు నీరటి చంద్రయ్య,బైరు భార్గవ్, గంగు కష్ణమూర్తి, కూస భాస్కర్ రెడ్డి, గోనే దామోదర్ రెడ్డి, పులి గణేష్, గడ్డం యాక సోమయ్య, సంగీ వెంకన్న, గాదేగాని సోమయ్య, నారగాని ఎల్లయ్య యువజన నాయకులు గోనె మహేందర్ రెడ్డి, బత్తిని అశోక్, గణేష్, సోమ శ్రీకాంత్, అనిల్ రమేష్, సురేష్, ప్రభాకర్, తిరుపతి, హాతీరామ్, యాకు, రాజు, ఉపేందర్ తదితరులు నాయకులు పాల్గొన్నారు.

గార్ల : కేంద్రంలో బిజెపి అరాచక పాలనకు చరమగీతం పాడేందుకు దేశ ప్రజలు సిద్ధంగా ఉన్నారనడానికి అందుకు కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఒక ఉదాహరణ అనిముల్కనూరు ఎంపిటీసి మాళోత్ వెంకట్ లాల్ అన్నారు. కర్ణాటలో ఇటివల జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపును స్వాగతిస్తూ శనివారం స్థానిక నెహ్రూ సెంటర్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో టపాసులు కాల్చుతూ గెలుపు సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి పార్టీని ప్రజలు తిరస్కరించడం అభినందనీయయన్నారు. కర్ణాటక నుండి ప్రారంభమైన బిజెపి వ్యతిరేక ఓటు దేశంలో ఉన్న అన్ని రాష్ట్రాలలో పునవృతం అయ్యి బిజెపిని ఓడించడానికి దేశ ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. తెలంగాణలోను కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుక వచ్చేందుకు సైనికుల్లా పని చేస్తామని, కాంగ్రెస్‌కు పట్టం కట్టిన ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు టి.కృష్ణ, పి.రామారావు,షంషాద్ బేగం, వినోద, సుందర్ తదితరులు పాల్గొన్నారు.

నెల్లికుదురు : కర్ణాటకలో కాంగ్రెస్ భారీ మెజార్టీతో గెలు పొందడంతో కాంగ్రెస్ శ్రేణులు హర్షవర్ధన్, ఏఐసిసి ఆల్ ఇండియా ఆదివాసి వైస్ చైర్మన్ తేజావత్ బెల్లయ్య నాయక్ నాయక్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఏదేళ్ల యాదవ రెడ్డి, కాంగ్రెస్ మహిళా జిల్లా అధ్యక్షురాలు నునావత్ రాధ హర్ష వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు టపాసులు పేల్చి స్వీట్లు పంచుకొని శనివారం సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ చేసిన అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు ఆకర్షితులై ప్రజలు పట్టం కట్టారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో ప్రభుత్వం నిలబెట్టబోతున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు న్యాయని సత్యపాల్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి హెచ్.వెంకటేశ్వర్లు, అధ్యక్షుడు బైరు అశోక్ గౌడ్, పిఎసిఎస్ డైరెక్టర్ బాలాజీనాయక్, కాసం లక్ష్మారెడ్డి, గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్, తుళ్ల ప్రణయ్ కుమార్, సలగు పూర్ణ చందర్, వరిపల్లి పూర్ణచందర్, పెరుమాండ్ల మల్లేశం, చిన్నబోయిన శ్రీనివాస్, వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

గోవిందరావుపేట : కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన విధంగానే తెలంగాణ రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి వస్తుందని టిటిసి కార్యదర్శి పైడాకుల అశోక్ అన్నారు.శనివారం గోవిందరావుపేట మండల కేంద్రం, పస్రా గ్రామాల్లో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారాంనాయక్ ఆధ్వర్యంలో కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ గెలుపుపై హర్షం వ్యక్తం చేస్తూ మండల నాయకుల సమక్షంలో బాలసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. అశోక్ మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ గెలుపు ప్రజల గెలుపు అని, తెలంగాణ రాష్ట్రంలో కూడా ఇదే పునరావృతం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి సుధాకర్, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు మామిడిశెట్టి కోటి, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు పెండెం శ్రీకాంత్, కిసాన్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల ప్రభాకర్, మహిళ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పడిగ పార్వతి, జిల్లా నాయకులు కణతల నాగేందర్ రావు, పాలడుగు వెంకటకృష్ణ, జెట్టి సోమయ్య, సూదిరెడ్డి జనార్దన్ రెడ్డి, పాశం మాధవరెడ్డి, ఎంపీటీసీ గోపిదాసు ఏడుకొండలు, బీసీ సెల్ అధ్యక్షులు కాడబోయిన రవి, పడిదల సాంబయ్య, మద్దాలి నాగమణి, చింత క్రాంతి, సర్పంచులు ముద్దబోయిన రవి,గ్రామ అధ్యక్షులు రామచంద్రపు వెంకటేశ్వర్‌రావు, బద్దం లింగారెడ్డి, వేల్పుగొండ ప్రకాష్,జంపాల చంద్రశేఖర్, పాలెం యాదగిరి, మిరియాల యాదగిరి రెడ్డి, కొల్లు శ్రీనివాస్ రెడ్డి, మేడ సైది రెడ్డి, , చేరుకుల సురేష్, జక్కు రణదీప్, గాంధర్ల వేణు, తండారవి, తండాకృష్ణ, చింతపండు లక్ష్మీ నారాయణ, సామ సమ్మిరెడ్డి, సామ వెంకట్ రెడ్డి, సూదిరెడ్డి జయమ్మ పులుసం లక్ష్మీ, చొప్పదండి వసంత, రమ పాల్గొన్నారు.

తాడ్వాయి : కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు పై హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్, పిఎసిఎస్ చైర్మన్ పులి సంపత్ గౌడ్‌ల ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీగా ర్యాలీ నిర్వహించి సంబరాలు నిర్వహించారు. బాణాసంచా పేల్చుతూ మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి కర్ణాటక ఎన్నికల ఫలితాలలో రాహుల్ సునామి మొదలైందని, వారి నాయకత్వంలో కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాబోతోందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. రాహుల్ సునామీలో మోడీ మానియా కొట్టుకుపోయిందన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ గెలవడం అన్నది ఒక సంకేతమని, దీంతో ఇకనుంచి దేశంలో జరగబోయే ఎన్నికల్లో ప్రతి రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగురవేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి ఇంత స్పష్టమైన మెజారిటీ ఇచ్చి అఖండ విజయాన్ని చేకూర్చిన ప్రజలకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు. అంతేకాకుండా కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్ విజయంలో కీలక పాత్ర పోషించిన అన్ని రాష్ట్రాల కాంగ్రెస్ నాయకుల శ్రేణులకు పేరుపేరునా వారు కృతజ్ఞతలు తెలిపారు. 2024లో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో రాహుల్ గాంధీ నాయకత్వాల కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుతారని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మాజీ మండలాధ్యక్షులు అనంతరెడ్డి, మహిళా కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పోలేబోయిన సజన, బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు రేగ కళ్యాణి, సర్పంచ్ సునీల్ దొర, మాజీ సర్పంచ్లు, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





















హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొన్న భక్తులు





నవతెలంగాణ-ములుగు/వెంకటాపూర్

వెంకటాపూర్‌మండలంలోని నల్లగుంట గ్రామం శనివారం రోజున హనుమాన్ జయంతి వేడుకల్లో భాగంగా శ్రీ సీతారామాంజనేయ స్వామి (రామాలయం) ఆలయం వద్ద మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ముఖ్యఅతిథులుగాగ్రామ పెద్దలు మండల వెంకట రమణరెడ్డి, దేవాలయ కమిటీ అధ్యక్షులు మండల మధుకర్ రెడ్డి పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హనుమాన్ దీక్ష చాలా కఠిన తరంగా ఉండడం జరుగుతుందని, నియమ నిబంధనలతో భక్తిశద్ధలతో ఈ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.గురుస్వామి నాగుల రవి,రామగిరి శ్రీనువాస్‌లు మాట్లాడుతూ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న స్వాములందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ మండలి దీక్ష స్వాములు గురుస్వాములు నాగుల రవి, రామగిరి శ్రీనువాస్, స్వాములు శానంరఘు, అభినయ్, గట్టు కుమారస్వామి,గువ్వ సాంబయ్య, రవి, కిరణ్, శ్యామ్ సింగ్, గట్టు ప్రశాంత్,సురేష్,రాజు,వెంకటేష్ పాల్గొన్నారు.

తాడ్వాయి : మండలంలోని కాటాపురంలో అంజన్న స్వామి భక్తులు హనుమాన్ జయంతి సందర్భంగా హనుమాన్ మాల ధారణ చేసి ప్రతిరోజు భజన కీర్తనలు, భజనలు గ్రామస్తులను రామాలయం వద్ద ఆకట్టుకున్నాయి.

అన్నారం పెద్ద చెరువు వద్ద అంజన్న స్వామి ఆలయం వద్ద కాటాపూర్లోని రామాలయం వద్ద ప్రతిరోజు నిత్య పూజలు నిర్వహించారు. చివరి రోజు కావడంతో గ్రామంలోని అన్ని వీధుల ఇరుముడి వేసుకొని సంకీర్తనలు పాడుకుంటూ జైశ్రీరామ్... జై హనుమాన్ అంటూ జయజయ ధనులతో కాటాపూర్ మార్మోగింది. భజనలు వేసుకుంటూ భద్రాచలం పుణ్యక్షేత్రానికి బయలుదేరారు.

ఉపాధి కూలీల సమస్యల పై 15 న ఛలో కలెక్టరేట్


నవతెలంగాణ-బయ్యారం


జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఈ నెల 15న ఛలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా సంయుక్త మండల కార్యదర్శి బిల్లాకంటి సూర్యం, అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు ఉమ్మగాని సత్యం కార్మికులకు పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐపీకేఎంఎస్) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా శనివారం మండలంలోని కొత్తపేట, గంధంపల్లి, రాయికుంట గ్రామాల ఉపాధి కార్మికుల దగ్గరకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకొని పని ప్రదేశాలను పరిశీలించడం జరిగింది. మోడీ ప్రభుత్వం రెండవ సారి అధికారంలోకి వచ్చిన తర్వాత ఉపాధి హామీ పథకను నిర్వీర్యం చేయుట కోసం ఈసారి బడ్జెట్లో చాలా తక్కువ నిధులు కేటాయించిందని, భవిష్యత్తులో ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేయడానికి ప్రయత్నాలు కొనసాగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం జిల్లా నాయకులు కొలిపాక రవి, సత్యం, ఉపాధి హామీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.











నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే సీతక్క

నవతెలంగాణ-ములుగు



వెంకటాపుర్ మండలంలోని పోర్కల పల్లి గ్రామానికి చెందిన తోట సాంబయ్య కుమారుడి వివాహానికి, లక్ష్మీదేవిపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు ముడిగే రవి కుమార్ రెండు రోజుల క్రితం వివాహం కాగా నూతన దంపతులను కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత,ఎమ్మెల్యే సీతక్క శనివారం ఆశీర్వదించారు. ఇదే గ్రామానికి చెందిన మాలోత్ సాంబ తమ్ముడి రిసెప్షన్‌కు హాజరై నూతన దంపతులను ఎమ్మెల్యే సీతక్క ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ బద్ధి సంపత్ మృతి చెందగా అతని స్వగ్రామం నల్లగుంటలో వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి ఎర్రబెల్లి

నవతెలంగాణ-పాలకుర్తి



మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు నెమరుగొమ్ముల జ్యోతి శ్రీనివాసరావు దంపతుల కుమార్తె సోనీ సందీప్‌రావు వివాహ వేడుకలకు హాజరైన మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు శనివారం మండల కేంద్రంలో గల బృందావన్ గార్డెన్‌లో నూతన వధూవరులను ఆశీర్వదించి నూతన వస్త్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండలాధ్యక్షుడు పసునూరి నవీన్, జడ్పీఫ్లోర్ లీడర్ పుస్కూరి శ్రీనివాసరావు, కోఆప్షన్ సభ్యులు ఎండి మదర్, సర్పంచ్ వీరమనేని యాకాంతరావు, సొసైటీ చైర్మన్ బొబ్బల అశోక్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, నాయకులు కర్ణాకర్ రెడ్డి, లైన్స్ క్లబ్ ఆఫ్ పాలకుర్తి మాజీ అధ్యక్షులు వర్రె వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

క్రీడలను ప్రోత్సహిస్తున్న తెలంగాణ ప్రభుత్వం

ఎంపీపీ అంజయ్య, జెడ్పీటీసీ శ్రీనివాస్

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



తెలంగాణ ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తూ యువకులు భవిష్యత్తులో స్థిరపడుటకు క్రీడలు ఉపయోగపడతాయని ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య జెడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్ అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ త్వరలో తొర్రూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో సీఎం కప్ క్రీడలను ప్రోత్సహించడానికి యువకులు ఉత్సాహంగా పాల్గొనాలని, 15, 16,17వ తేదీలలో తొర్రూర్ మండల స్థాయిలో స్థానిక జెడ్‌పిఎస్‌ఎస్ పాఠశాల మైదానంలో 3 రోజులపాటు కబడ్డీ, వాలీబాల్ , అథ్లెటిక్స్, ఫుట్ బాల్, ఖో ఖో క్రీడలను నిర్వహించనున్నట్లు, కబడ్డీకి శ్రీనివాసులు 8008051050, వాలీబాల్ బి.సురేందర్ 9963146642, అథ్లెటిక్స్ ఏం.రాజు7036089523,ఫుట్ బాల్ సురేందర్ 9948610447, ఖోఖో నర్మదా 9951836459లను 15 సంవత్సరాల పైబడి 36 సంవత్సరాల వయసులోపు యువతి యువకులు ఆయా గేమ్‌ల ఇన్చార్జిలను సంప్రదించి టీమ్స్ వైస్‌గా ఎన్రోల్ చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, ఎంపీడీవో కుమార్,ఎస్సై సతీష్, వైస్‌ఎంపీపీ శ్యాంసుందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, నోడల్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, ఎంపీఓ గౌస్, వినయ్, పీఈటీలు శ్రీనివాస్, సురేందర్, నర్మదా, రాజు, బిక్షపతి, సురేందర్, భాస్కర్, సురేష్ పాల్గొన్నారు.

గో ఆధారిత సాగు కోసం రైతులను ప్రోత్సహిస్తాం


టీజీఎఫ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు మహేష్ అగర్వాల్

నవతెలంగాణ-పెద్దవంగర



గ్రామీణ ప్రాంతాల్లో గో ఆధారిత వ్యవసాయ సాగు కోసం రైతులను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తున్నామని తెలంగాణ గోశాల ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు మహేష్ అగర్వాల్, కార్యాలయ సూపరింటెండెంట్ దుర్గం రోజా అన్నారు. శనివారం అవుతాపురం గ్రామంలోని రైతులకు మహేశ్వరి గోశాల ఆధ్వర్యంలో ఉచితంగా లేగ దూడలను సర్పంచ్ సలిదండి మంజుల సుధాకర్‌తో కలిసి పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎరువులు వాడటం వల్ల మన ఆరోగ్యం దెబ్బ తింటుందన్నారు. దీర్ఘకాలం ఆరోగ్యంగా ఉండాలంటే రసాయన రహిత వ్యవసాయం చేయాలని సూచించారు. ఆవు మూత్రం, పేడతో జీవామతం, కషాయాలు తయారు చేసుకుని వ్యవసాయం చేసుకోవచ్చని సూచించారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని పశువుల కోసం గ్రామాల్లో నీటి తొట్టీలను ఏర్పాటు చేయాలని ప్రజా ప్రతినిధులను కోరారు. మూగ, సన్నజీవాల మరణాల రేటును తగ్గించే లక్ష్యంతో '108 అంబులెన్స్' తరహాలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకొస్తున్న మొబైల్ అంబులేటరీ క్లినిక్స్‌ను దేశ వ్యాప్తంగా అందుబాటులోకి తీసుకొచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తోందన్నారు. సకాలంలో వైద్య సేవలందక విగత జీవులవుతున్న మూగ జీవాల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 1962 అంబులెన్స్ సేవలను రైతులు పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోశాల ప్రతినిధి కిరణ్, రైతులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీల సమస్యలపై సర్వే




నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ కూలీలు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై శనివారం మండలంలోని చర్లపాలెం, చీకటాయపాలెం గ్రామాలలో సర్వే చేయడం జరిగిందని అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ముంజంపల్లి వీరన్న అన్నారు. ఆయన మాట్లాడుతూ వ్యవసాయ కూలీల వలసలు నిరోధించడానికి తీసుకొచ్చిన ఈ చట్టాన్ని క్రమంగా నిర్వీర్యపరుస్తూ పూర్తిగా రద్దు చేయడానికి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కుట్ర చేస్తుందన్నారు. గతంలో పనిచేసిన కూలీల వేతన బకాయిలను విడుదల చేయకపోవడం,కూలీల కార్డుకు ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్ లింకు చేయాలనే నిబంధనం తీసుకురావటం తదితర సమస్యలను ప్రభుత్వమే సృష్టిస్తుందని అన్నారు. పెరిగిన అన్ని రకాల ధరలను దృష్టిలో పెట్టుకొని ఒక రోజుకూలి 600 రూపాయలు ఇవ్వాలని, సంవత్సరంలో 200 రోజులు పని కల్పించాలని ఆయన కోరారు. పని ప్రదేశంలో మంచినీటి సౌకర్యం, నీడ వసతి, మెడికల్ కిట్టు అందుబాటులో ఉంచాలన్నారు. గడ్డపారలు, పారలు, తట్టలు విడిగా కొనివ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కూలీల గ్రూపులలో పర్మినెంట్ గ్రూపులని టెంపరరీ గ్రూప్‌లని విభజించటం, కొత్త కార్డులు ఇవ్వకపోవడం ఒకే కార్డు పై కుటుంబం అంతా పని చేయాల్సి రావటం తదితర సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన కోరారు. గ్రామీణ ఉపాధి కూలీల సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వం కోరడమే కాకుండా కేంద్రంపై గట్టిగా ఒత్తిడి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో చింతా నవీన్, రైతు సంఘం నాయకులు గజ్జి యాకయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు చిన్న యాకయ్య పాల్గొన్నారు.

కల్యాణ లక్ష్మితో పేదల జీవితాల్లో వెలుగులు

నవతెలంగాణ-పెద్దవంగర



'కల్యాణ లక్ష్మి' పథకం రాష్ట్రంలోని పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతుందని మహబూబాబాద్ జిల్లా ఎంపీటీసీల ఫోరం కన్వీనర్ బానోత్ రవీందర్ నాయక్ అన్నారు. శనివారం రెడ్డికుంట తండాకు చెందిన బానోత్ మౌనిక తల్లిదండ్రులకు 'కల్యాణ లక్ష్మి' చెక్కును స్థానిక సర్పంచ్ బానోత్ జగ్గా నాయక్, జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు జాటోత్ నెహ్రూ నాయక్ తో కలిసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ భూక్య లష్కర్, బానోత్ శారద, బానోత్ లష్కర్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు 50 వేలు విరాళం

నవతెలంగాణ-దేవరుప్పుల

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ స్ఫూర్తితో ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని యువ నాయకుడు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ అన్నారు.మండలంలోని అప్పిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన గ్రామ ప్రజాప్రతినిధులు గ్రామస్తులు పలువురు శనివారం మండలంలోని పెద్దమడూరు గ్రామ యువ నాయకుడు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్‌ను స్వగృహంలో కలిసి అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు సహాయ సహకారం అందించాలని కోరగా వెంటనే స్పందించిన యువ నాయకుడు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ విగ్రహ ఏర్పాటుకు 50,000 వేల రూపాయలు నగదు విరాళం అందించారు.సందర్భంగా శ్రీకాంత్ గౌడ్‌కు అప్పిరెడ్డిపల్లి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కారుపోతుల శ్రీనివాస్, మండల బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు నల్ల ఉమేష్ గౌడ్, పెద్దమడూర్ ఎంపీటీసీ పానుగంటి గిరి, గ్రామ రైతు కోఆర్డినేటర్ ఆకవరం పెద్దారెడ్డి, గ్రామ ఉపసర్పంచ్ మానుపాటి వెంకటేష్,నాయకపు శ్రీనివాస్,బబ్బూరిరవి,అప్పిరెడ్డిపల్లి సర్పంచ్‌పులిగిల్ల సుధాకర్, అంబేద్కర్ నిర్మాణ కమిటీ అధ్యక్షుడు నాగారపు అశోక్, కార్యదర్శి దండు నరసింహులు, కోశాధికారి పులిగిల్ల యాకయ్య, ఉపాధ్యక్షులు పులిగిల్ల శ్రీనివాస్, గౌరవాధ్యక్షులు నాగారపు యాకయ్య, గంగారపు వెంకన్న,కొంగరి సుధాకర్ పులిగిల్ల ఎల్లయ్య,నాగారపు అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమాలు చేస్తాం







నవతెలంగాణ-నెల్లికుదురు

వీవోఏల సమస్యలను తక్షణమే ప్రభుత్వం పరిష్కరించకుంటే ఉద్యమాలు చేస్తామని ఆ సంఘం మండల అధ్యక్షుడు నిరవధిక సమ్మె ఇన్చార్జి రాధిక ఇందిరా మంజుల రాము ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మండల కేంద్రంలోని ఈవోల సమ్మె శనివారం నాటికి 27వ రోజు చిరున సందర్భంగా నిరసన కార్యక్రమాన్ని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమ్మె చేస్తున్నప్పటికీ వివోఏలను ప్రభుత్వం గుర్తించకపోవడం బాధాకరమన్నారు. మాకు పని ఒత్తిడి పెరిగినప్పటికీ మాకు వేతనం తక్కువ ఇస్తూ వెట్టిచాకిరి చేయించుకోవడం సరైనది కాదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం గుర్తించి మా సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హైమా, శ్వేత, మంజుల, నసిహత్ బేగం, రాము రమేష్, స్వప్న, ఉమా, ఉష, సరిత, కవితతో పాటు వివిధ గ్రామాల వివోఏలు పాల్గొన్నారు

గూడూరు : తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వివోఏలు చేపట్టిన సమ్మె శనివారంకి 27వ రోజుకు చేరింది. ఈ సమ్మెలో గూడూరు మండల వివోఏల అధ్యక్షురాలు దారం శ్రీలత, కార్యదర్శి పురుషోత్తం, కోశాధికారి మల్లెబోయిన శ్రీలత, క్లస్టర్ బాధ్యులు ఏ.కళ్యాణ్, కే.లక్ష్మయ్య, కుమార్, రాజు, వెంకటలక్ష్మి, వి.రాజు, బి.రమేష్, శారదా, వసంత తదితరులు పాల్గొన్నారు

గార్ల : గత నాలుగు వారాలుగా ఐకెపి వివోఏలు సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం సిగ్గుచేటని సీఐటీయూ మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ధనియాకుల రామారావు, ముల్కనూరు ఎంపిటీసి మాళోత్ వెంకట్ లాల్‌లు మండిపడ్డారు. తెలంగాణ ఐకెపి ఉద్యోగుల సంఘం (సిఐటియు) ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన నిరవధిక సమ్మె శనివారం 27వ రోజుకు చేరుకున్న సందర్భంగా స్థానిక నెహ్రూ సెంటర్‌లో జరుగుతున్న సమ్మెకు మద్దతు తెలిపి మాట్లాడారు. మహిళ వివోఏ ఉద్యోగులు ఎండలో, వడగాలులకు, అకాల వర్షాలకు ఇబ్బందులు పడుతూ సమ్మె చేస్తూ అనారోగ్యానికి గురవుతూ స్థానిక ప్రభుత్వ హాస్పిటల్‌లో వైద్యం తీసుకుంటున్నా ప్రభుత్వం స్పందించక పోవడం దారుణం అన్నారు. వివోఏలకు ఉద్యోగ భద్రత కల్పించి, కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని,సెర్ప్ నుండి ఐడి కార్డులు ఇవ్వాలని, అర్హత ఉన్న వివోఏలను సీసీలుగా నియమించాలని డిమాండ్ చేశారు. మద్దతు తెలిపిన వారిలో సిఐటియు జిల్లా నాయకులు యం.గిరిప్రసాద్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు రామారావు, టి.కృష్ణ, షంషాద్ బేగం, యం.వినోద తదితరులు సంఘీభావం తెలియజేశారు. ఈ సమ్మెలో వివోఏల సంఘం మండల అధ్యక్షుడు ఉమా, వీరలక్ష్మి, సరోజ, కల్పన, శ్రీజ, జి.లక్ష్మి, మాలతి, జ్యోతి, అనిత, చంద్రకళ, మంగ్యి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

గండు బుచ్చయ్య ఆశయ సాధనలో పని చేయాలి

ఎంపీ మాలోత్ కవిత, ఎమ్మెల్యే శంకర్ నాయక్

నవతెలంగాణ-నెల్లికుదురు



గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసిన కీర్తిశేషులు గండు బుచ్చయ్య ఆశయ సాధనలో పని చేయాలని టిఆర్ఎస్ పార్టీ మహబూబాద్ జిల్లా అధ్యక్షురాలు, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యురాలు మాలోత్ కవిత, మహబూబాద్ ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్, మాజీ ఎమ్మెల్సీ గండు సావిత్రి, గాయత్రి గ్రానైట్ గ్రూప్ ఆఫ్ వద్దిరాజు కిషన్ అన్నారు. మండలలోని మేచరాజుపల్లి గ్రామంలో అమరుడు గండు బుచ్చయ్య విగ్రహాన్ని శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కీర్తిశేషులు గండు బుచ్చయ్య రజాకార్ల ఉద్యమంలో ధైర్యంగా సాహసం చేసి ముందుండి పోరాడి ప్రజల పక్షాన నిలబడి పోరాటాలు చేసిన వ్యక్తి అని అన్నారు.ఆ రోజుల్లోనే ప్రజల పట్ల నిలిచి గ్రామ అభివృద్ధి కోసం గ్రామంలో అన్ని రంగాల మౌలిక వసతులు ఏర్పాటు లక్ష్యంగా ముందుకు సాగారని అన్నారు. గ్రామంలోని ప్రజల అందరిని ఏకం చేసేందుకు ఒక తాటి మీదకు తీసుకొచ్చి గ్రామంలో ప్రతిరంగం మీద అవగాహన కల్పిస్తూ ప్రజల మననలు పొందుతూ ప్రజలకు అండగా ఉంటూ ప్రజలకు కావలసిన మౌలిక వసతులను ఏర్పాటు చేసేందుకు వివిధ పార్టీల నేతల వద్ద కూడా వెళ్లి నిధులు తీసుకొచ్చి త్రాగునీరు, విద్యుత్ లైట్లు, చుట్టుపక్కల గ్రామాలకు రోడ్లు కోసం ఆరోజుల్లో ఎంతో కష్టపడి గ్రామాభివృద్ధికి కృషి చేశాడని అన్నారు. అదే తరహాలో ఈ గ్రామాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసేందుకు ఇప్పటి రాజకీయ నాయకులు ఏకమై గ్రామాభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. ఇప్పుడున్న ఎంపీపీ ఆ గ్రామ ఎంపీటీసీ ఎర్రబెల్లి మాధవి నవీన్ రావు కూడా లక్షల రూపాయల నిధులు తీసుకొచ్చి గ్రామానికి ఎంతో సేవ చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి నవీన్ రావు, సర్పంచ్ వెలిశాల లక్ష్మీ దేవేందర్ రావు, మాధవరావు, గండు వీరయ్య, గండు రాజు, కుటుంబ సభ్యులు గండు మంగమ్మ, సాయిలు, కోటగిరి బలరాంతో పాటు ఆ గ్రామ ప్రజాప్రతినిధులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఖుషిగుట్ట క్రషర్ల అనుమతులను రద్దు చేయాలి

సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ డిమాండ్

నవతెలంగాణ-పాలకుర్తి

పాలకుర్తి మండల కేంద్రంలోని ఖుషి గుట్టకు నిర్వహిస్తున్న క్రషర్ల అనుమతులను వెంటనే రద్దు చేయాలని సీపీ (ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ క్రషర్ల నిర్వహణతో ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యం బాంబుల పేలుళ్లతో గుట్ట పరిసర ప్రాంతాల్లో తిరిగే ప్రజలు ప్రాణాలు అర చేతిలో పెట్టుకొని జీవిస్తున్నారని, బాంబుల పేలుళ్ల వల్ల ఇండ్లు పగుళ్ల చూపుతున్నాయని, రైతులు పంటలు పండించుకోలేని పరిస్థితులు ఏర్పడుతున్నాయన్నారు. పాలకుర్తిని పర్యట కేంద్రంగా అభివృద్ధి చేస్తున్న క్రమంలో సహజ వనరులను కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని, ఖుషి గుట్ట రోజురోజుకి కుచించుకో పోతుందని, తన అస్తిత్వాన్ని కోల్పోతుందన్నారు. పక్కనే ఉన్న చారిత్రక శైవక్షేత్రం, పెద్దమ్మ గుడి, అయ్యప్ప గుడి ప్రమాదముప్పులో ఉన్నాయని గుళ్ళు పగులు చూపుతున్నాయని తెలిపారు. పాలకుర్తిని పర్యటక కేంద్రంగా మారుస్తున్న క్రమంలో క్రషర్ల నిర్వహణ మూలంగా పాలకుర్తి పరిసర ప్రాంతాలు సహజత్వం కోల్పోయి కల తప్పుతుందని తెలిపారు. రోజురోజుకి పాలకుర్తి విస్తరిస్తుందని, కుషిగుట్ట పరిసర ప్రాంతాలు పర్యటక ప్రాంతాలుగా తీర్చిదిద్దబడుతున్నాప్రజల నివాసాలకు, గుళ్లకు, మనుషుల ప్రాణాలకు ప్రమాదకరంగా మారిన క్రషర్ల అనుమతులను రద్దు చేయాల్సిన అవసరం ఉందని డిమాండ్ చేశారు. ప్రజల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని పర్యటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు కుషిగుట్టను రక్షించే బాధ్యతలు తీసుకోవాలని అన్నారు. సహజ సంపదను కాపాడి తక్షణమే కుషిగుట్ట అనుమతుల్ని రద్దు చేసి పాలకుర్తి పౌర సమాజం ముందుకు వచ్చి కుషిగుట్టను కాపాడుకునేందుకు ఉద్యమాన్ని చేపట్టాలని కోరారు. అందుకు సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ చొరవ చూపుతుందని క్రషర్ల రద్దు కోసం పోరాటాలు నిర్వహిస్తుందని హెచ్చరించారు.



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-లింగాలఘనపురం



మండలంలోని కుందారం గ్రామంలో ఎంజిఎన్ ఆర్ఇజిఎస్ నిధుల నుండి రూ. 80.00 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్స్, మెటల్ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే రాజయ్య శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ గ్రామాలను అన్ని రంగాలలో సర్వతోముఖాభివృద్ధి చేయడంతో పాటుగా గ్రామాలలో మౌలిక వసతుల కల్పనలో భాగంగా అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణం, వ్యవసాయ భూముల వద్దకు వెళ్లడానికి మెటల్ రోడ్స్, గ్రామాలను కలిపే అప్రోచ్ రోడ్స్, లింకు రోడ్స్ సింగిల్ రోడ్లను డబల్ రోడ్స్ చేయడం రోడ్ల అభివృద్ధికి అధిక ప్రాధాన్యతనిస్తూ గ్రామాలలో మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందని తెలిపారు. సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అమలులో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నెంబర్.1 స్థానంలో నిలిచిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శాడ సుగుణ, పిఏసిఎస్ చైర్మన్ శ్రీశైలం, ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు నాగేందర్, భాగ్యలక్ష్మి రామచందర్, మధు, ఉపేందర్,సంబంధిత శాఖల అధికారులు, గ్రామప్రజలు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

జేపీఎస్‌లను రెగ్యులర్ చేయాలి : పంచాయతీ సిబ్బంది

నవతెలంగాణ-బచ్చన్నపేట



జేపీఎస్‌లను రెగ్యులర్ చేసి ఏడూరు గ్రామపంచాయతీ కార్యదర్శులు ఆ ఊరికే పంపించాలని మండలంలోని పోచన్నపేట గ్రామ సిబ్బంది ర్యాలీ నిర్వహించి ప్రభుత్వానికి విన్నవం చేశారు. ఈ సందర్భంగా సిబ్బంది ప్రభుత్వాన్ని గ్రామాల్లో పారిశుద్ధ పనులను, అలాగే గ్రామాల్లో ఉన్న సమస్యలను పంచాయతీ కార్యదర్శుల ద్వారానే తమకు ఆదేశాలు అందుతాయని ఆ కార్యదర్శి లేకపోతే గ్రామాలు అభివృద్ధి చెందాయని వారు అన్నారు.

ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షుడిగా భద్రయ్య

నవతెలంగాణ-ములుగు



మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్ టీఎస్) రాష్ట్ర జాతీయ కమిటీ ఆదేశానుసారంతో ములుగు జిల్లా నూతన అధ్యక్షులుగా గడ్డం భద్రయ్య మాదిగను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దళితరత్న కేదాసి మోహన్ మాదిగ శనివారం నియమించారు. విశ్రాంతి ఉద్యోగుల భవనంలో జరిగిన సమావేశంలో భద్రయ్యకు కండ కప్పి నియామకపత్రం అందించారు. కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్షులు నమిండ్ల చిన్నస్వామి, పోలేపాక యాకయ్య, బొచ్చు సాంబయ్య, బూట్ల మోహన్, దూడపాక రాజేందర్, చింతం మల్లయ్య, జన్ను రమేష్, చిలుకల సంజీవ, గట్టు ప్రకాష్, పురుషోత్తం రవి, గుండేటి దిలీప్, వర్షం సురేందర్ పాల్గొన్నారు.

చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-కొడకండ్ల



మండలంలోని పాకాల రామవరం గ్రామాలకు చెందిన గీత కార్మికులు తాటి చెట్టు ఎక్కి కళ్ళు గీస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు తాటి చెట్టు పైనుండి పడి గాయాలైన పల్లె మొగిలి, కారుపోతుల సోమయ్యకు ప్రభుత్వం అందించిన 15వేల రూపాయల ఎక్స్గ్రేషియా చెక్కులను గౌడ్ ఐక్య సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడిసెట్టి వెంకన్న ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ డిసిసిబి వైస్ చైర్మన్ కుందూరు వెంకటేశ్వర రెడ్డి బాధితులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు గౌడ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్ శోభాయాత్ర

నవతెలంగాణ-కొడకండ్ల



మండల కేంద్రంలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో వీర హనుమాన్ పెద్ద జయంతి పురస్కరించుకొని హనుమాన్ భక్తులు గ్రామ పురవీధుల గుండా 200 మంది ఘనంగా శోభాయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు లేక రామ్మోహన్రావు, పెదగాని సోమయ్యగౌడ్, సుంకరనేని కోటేశ్వర్, మేడేపల్లి సోమన్న పులిగిల్ల ఉపేందర్,శ్రీనివాస్, శ్రీమాన్,హనుమాన్ భక్తులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ సంబరాలు

నవతెలంగాణ-కొడకండ్ల



కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్ అఖండ విజయం సాధించడంతో శనివారం సాయంత్రం మండల కేంద్రంలోని బస్టాండ్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధారావత్ సురేష్ నాయక ఆధ్వర్యంలో బాణాసంచాలు పేల్చి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ అఖండ మెజార్టీ సాధించి రాష్ట్రంలో ఇందిరమ్మ పాలన రాబోతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పనిచేసే కార్యకర్తలకు పార్టీలో గుర్తింపు

బీఆర్ఎస్ నియోజకవర్గ మహిళా ఇన్చార్జ్ సునీత రాజు

నవతెలంగాణ-రఘునాథపల్లి



భారత రాష్ట్ర సమితి పార్టీలో పనిచేసే ప్రతీ కార్యకర్తకు గుర్తింపు ఉంటుంది అని స్టేషన్‌ఘన్పూర్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో మహిళలను చేస్తూ పార్టీని మరింత బలోపేతం చేస్తానని బీఆర్ఎస్ నియోజకవర్గ మహిళా ఇన్చార్జి మట్లపల్లి సునీత రాజు తెలిపారు. శనివారం పార్టీ కార్యాలయంలో రెండోసారి నియోజకవర్గ మహిళా ఇన్చార్జిగా ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నాయకత్వంలో చేపడుతున్న సంక్షేమ పథకాలను పల్లె పల్లెల్లో వివరిస్తూ పార్టీని మరింత బలోపేతం చేస్తానని ఆమె తెలిపారు. స్టేషన్‌గన్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య చేపట్టిన అభివృద్ధి సంక్షేమాలను వివరిస్తూ రాజయ్య గెలుపు కొరకు పని చేస్తానని ఆమె తెలిపారు.

ఆడబిడ్డలకు అండగా కేసీఆర్ : ఎమ్మెల్యే

నవతెలంగాణ-నర్మెట్ట



ఆడపిల్లలకు అండగా టిఆర్ఎస్ ప్రభుత్వం ఉంటుందని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి అన్నారు. శనివారం నర్మెట్ట మండల కేంద్రంలో ఎంపీపీ తేజావత్ గోవర్ధన్ నాయక్ అధ్యక్షతన నర్మెట్ట మండలంలోని వివిధ గ్రామాల్లో 32 మంది లబ్దిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను ముఖ్య అతిథిగా జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం రాకముందు రాష్ట్రంలో రైతులు పడ్డ కష్టం మన కండ్ల ముందరే ఉందని, ఆ రోజులు గుర్తు చేసుకుంటేనే ఎంతో బాదేస్తదన్నారు. రైతులకు సరైన కరెంటు, సాగు నీరు, పెట్టుబడి రైతు బంధు అందించిన ఘనత దేశంలో కేవలం తెలంగాణ సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీకో ఆప్షన్ నెంబర్ ఎండి గౌస్, ఉమ్మడి మండలాల కన్వీనర్ పెద్దిరాజి రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు శివరాజు, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సురేష్ సర్పంచి కమలాకర్ రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్, టిఆర్ఎస్ మాజీ మండలాధ్యక్షుడు సుధాకర్ ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఆట వస్తువులు దుస్తులు పంపిణీ

నవతెలంగాణ-లింగాలఘనపురం



లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ చైర్మన్ కళ్లెం శ్రీనివాస్ రెడ్డి అద్వర్యంలో, తెలంగాణ విద్యుత్ ఉద్యోగుల సహకారంతో శ్రీశైలం నల్లమల అడవిలోని చెంచుల జనగామ జిల్లా ఎంపీపీల ఫోరం అధ్యక్షురాలు, ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి శనివారం పంపిణీ చేశారు. గ్రామంలోని గిరిజన జాతి కుటుంబాలకు వంట పాత్రలు, ఆట వస్తువులు, బట్టలను పంపిణీ చేయడం జరిగింది.

ఉపాధి పని దినాలను పెంచాలి

నవతెలంగాణ-గార్ల



కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీరియం చేసేందుకు కుట్రలు పన్నుతుందని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పని దినాలను 200 రోజులకు పెంచాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి వంగూరి పెద్ద వెంకటేశ్వర్లు, మండల ఉపాధ్యక్షులు కందునూరి శ్రీనివాస్‌లు డిమాండ్ చేశారు. మండలంలోని గార్ల, ముత్తితండా గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి పనులను క్షేత్రస్థాయిలో వ్యకాస, గిరిజన సంఘం అధ్వర్యంలో శనివారం పరిశీలించి ఉపాధి కూలీలను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాని మోడీ హయంలో ఇటీవల కేటాయించిన బడ్జెట్‌లో తక్కువ బడ్జెట్ కేటాయించి ఉపాధి హామీ పథకాన్ని నీరు గార్చే ప్రయత్నం చేస్తున్నారని ఆవేదన వెలిబుచ్చారు. పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా ఉపాధి వేతనాలు పెంచాలనీ, పని దినాలు రెండు వందల రోజులకు పెంచాలని డిమాండ్ చేశారు. గత సంవత్సరంలో పని చేసిన ఉపాధి హామీ డబ్బులు కొంత మంది కి ఇప్పటి వరకు ఎమౌంటు పడలేదని అటువంటి ఇబ్బందులు లేకుండా పని చేసిన కూలీలకు వారం వారం కూలీ డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పనుల వద్ద కూలీలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఉపాధి హమి పథకంకు అధిక నిధులు మంజూరు చేసి ఉపాధి చట్టాన్ని పటిష్ఠంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి భూక్య హరినాయక్, నాయకులు కె.రామకృష్ణ, మేట్లు తదితరులు ఉన్నారు.

కార్మికవర్గ పక్షపాతి తోట బిక్షం

సీపీఎం మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సుర్ణపు సోమయ్య




నవతెలంగాణ-మహబూబాబాద్

కార్మిక వర్గ పీడీత ప్రజల పక్షపాతి సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు తోట బిక్షం స్థూపావిష్కరణ, ద్వితీయ వర్ధంతి సభ శనివారం ఘనంగా జరిగింది. స్థానిక వ్యవసాయ మార్కెట్ వద్ద బిక్షం స్థూపాన్ని ఆవిష్కరించిన అనంతరం వ్యవసాయ మార్కెట్ వద్ద జరిగిన ద్వితీయ వర్ధంతి సభకు సీఐటీయూ పట్టణ కన్వీనర్ కుమ్మరిగుంట్ల నాగన్న అధ్యక్షత వహించారు. ఈ సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీపీఎం మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ సుర్ణపు సోమయ్య మాట్లాడుతూ కార్మిక పక్షపాతిగా, పీడిత, తాడిత ప్రజల సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం పోరాడిన గొప్ప వ్యక్తి తోట బిక్షం అని, జిల్లాలో అసంఘటిత రంగ కార్మికులు అయిన హమాలీ, భవననిర్మాణ కార్మికులు సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం తపిస్తూ వారికి వెన్నుదన్నుగా నిలిచాడని తెలిపారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో కీలకమైన పాత్ర పోషించిన బిక్షం చివరి వరకు కార్మిక పక్షపాతిగా నిలిచారని, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడం వారి పోరాటాలకు అండదండగా నిలబడడమే బిక్షంకు ఇచ్చే నిజమైనని వాళి అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక హక్కులను కాలరాస్తూ కార్మిక సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నాయని దానికి వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించాలని కోరారు. ఈ సభలో సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుల రాజు, కుంట ఉపేందర్ టిఆర్ఎస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చిట్యాల జనార్ధన్, ఏడ్ల రమేష్, సిపిఎం, సిఐటియు నాయకులు అల్వాల వీరయ్య, గుణగంటి రాజన్న, బానోత్ సీతారాం,కుర మహేష్,దుడ్డేల రామ్మూర్తి, సమ్మెట రాజమౌళి, గొడుగు గుట్టయ్య, భిక్షం కుటుంబ సభ్యులు తోట శ్రీనివాస్,తోట యాకయ్య, మల్లయ్య పాల్గొన్నారు.

ముదిరాజ్ యువజన రాష్ట్ర కార్యదర్శిగా గోరంట్ల యాదగిరి

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



రాష్ట్ర ముదిరాజ్ మహాసభ యువజన విభాగ రాష్ట్ర కార్యదర్శిగా మండలంలోని శివునిపల్లి గ్రామానికి చెందిన గోరంట్ల యాదగిరి ముదిరాజ్ నియమిస్తూ శాసన మండలి డిప్యూటీ చైర్మన్, రాష్ట్ర ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు, బండా ప్రకాష్ చేతులమీదుగా శనివారం నియామక పత్రం పొందారు. తన పై నమ్మకంతో బాధ్యత అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు గొడుగు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిపల్లెబోయిన అశోక్, గుండ్లపల్లి శ్రీని వాస్, యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు జగన్, జిల్లా అధ్యక్షులు నీల గట్టయ్య, ప్రధాన కార్యదర్శి కట్ల సదానందం, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం వరంగల్ అధ్యక్షులు బుస్సా మల్లేశం, డైరెక్టర్ నీల రాజు, జిల్లా కార్యదర్శి భూర్ల శంకర్, పాలకుర్తి ఇంచార్జి చిక్కుడు రాములు ధన్యవాదాలు తెలిపారు.

కొత్తూరు ఇసుక క్వారీకి కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని రాజుపేట కొత్తూరు ఇసుక క్వారీకి నూతన కమిటీని ఎన్నుకున్నట్లు శ్రీకాళికాదేవి ఇసుక, మొరం క్వారీ లేబర్ కాంట్రాక్ట్ సహకార సంఘం లిమిటెడ్ సభ్యులు తెలిపారు. శనివారం జరిగిన కమిటీ ఎన్నికల్లో రిజిస్టర్ నెంబర్ 06/2021 ఎంయు సభ్యులు పాలకవర్గంలో విజయం సాధించినట్లు ఆదివాసీ సేన నాయకులు తెలిపారు. 11మంది అభ్యర్థులు పోటీ చేయగా శ్రీకాళికాదేవి ప్యానల్ నుండి తొమ్మిది మంది పాలకవర్గం ఒకే ప్యానల్ నుండి గెలుపొందినట్లు తెలిపారు. ఆదివాసీ సేన లీగల్ అడ్వైజర్ మడి సాయిబాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు యానక లక్ష్మీనారాయణ, పీరీల భాస్కర్, బొల్లె శ్రీను, తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు పొడెం బాబు, తుడుందెబ్బ జిల్లా నాయకులు నల్లబోయిన లక్ష్మణరావు, అన్నబోయిన సమ్మయ్య, ఎట్టి సారయ్య సోయం సీతయ్య, ఆదివాసి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు తోలెం నర్సింహారావు, ఆదివాసి సేన మండల అధ్యక్షుడు పోలేబోయిన ఆదినారాయణ, కార్యదర్శి కల్తి రామకృష్ణలు పాల్గొన్నారు.



రైలు నుండి జారిపడి వ్యక్తి మృతి

నవతెలంగాణ-కాజీపేట

రైలు నుండి ప్రమాదవశాత్తు జారిపడి వ్యక్తి మృతి చెందిన సంఘటన శనివారం ఉదయం కాజీపేట జీఆర్‌పీ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. జీఆర్‌పీ ఎస్ఐ చింత పరశురాములు తెలిపిన వివరాల మేరకు శనివారం 8 గంటలకు ముందు ఘనపూర్, ఇప్పగూడ రైల్వే స్టేషన్ మధ్య కేఎం నంబర్ 301/5 మధ్య ఎగువ దిగివ లైన్‌లో మధ్యగుర్తు తెలియని రైలునుండి ప్రమాదవశాత్తు గుర్తు తెలియని మూగమనిషి జారిపడి బలమైన గాయాలై మృతిచెందినట్లు తెలిపారు. మృతుని రైల్వే ప్రయాణం టికెట్ ఆధారంగా అతను సికింద్రాబాద్ నుండి రాయచూర్ ప్రయాణం చేస్తున్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసి మృతదేహాన్ని వరంగల్ ఎంజీఎంకు తరలించడం జరిగిందని వివరాలకు 94990619031, 9493201968 నెంబర్లను సంప్రదించాలన్నారు.







వైద్యవృత్తి పవిత్రమైనది



నవతెలంగాణ-హనుమకొండ

సమాజంలో వైద్యవృత్తి పవిత్రమైనదని రచయిత సంఘ సంస్కర్త డైనమిక్ పోలీస్ ఆఫీసర్ బొల్లెపల్లి వీరయ్యగౌడ్ అన్నారు. శనివారం ఆయన ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ బైరి లక్ష్మీనారాయణగౌడ్‌ని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించాడు. ఇటీవల డాక్టర్ లక్ష్మీనారాయణ గౌడ్ కాకతీయ మెడికల్ కాలేజ్ నుండి సిరిసిల్ల మెడికల్ కాలేజీకి పదోన్నతిపై బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు శ్రీపతి గౌడ్, తాళ్లపల్లి రమేష్‌గౌడ్‌లతోకలసి లక్ష్మీనారాయణను సన్మానించారు. డాక్టర్ లక్ష్మీనారాయణ ఉచిత వైద్యంఅందిస్తూ గౌడ జాతి కోసం సేవా కార్యక్రమాలు చేపడుతున్నారని కొనియాడారు.

బీటీ రోడ్డు పనుల పరిశీలన



నవతెలంగాణ-ఖానాపురం

మండల పరిధిలోని కొడితిమాట్ తండా మీదుగా పగడాల గుట్టవరకు రూ.2.10 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న బీటి రోడ్డు పనులను శనివారం ఎంపీపీ వేములపల్లి ప్రకాష్‌రావు పరిశీలించారు. బీటీరోడ్డు నిర్మాణ పనులు నాణ్యతతో చేపడుతూ నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని గుత్తేదారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో మాజీ మార్కెట్ చైర్మన్ బత్తిని శ్రీనివాస్, సర్పంచ్ గుగులోతు సుమన్, సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు కాస ప్రవీణ్‌కుమార్, ఎంపీటీసీ షేక్ యాకుబి మౌలానా,గ్రామ పార్టీ అధ్యక్షులు లకావత్ ప్రవీణ్, బుధరావుపేట పార్టీ అధ్యక్షులు షేక్ యాకుబ్ పాషా, గ్రామ పెద్దలు గుగులోత్ కిషన్, బి.కిషన్‌చంద్రు, హరిలాల్, గ్రామపార్టీ యూత్ అధ్యక్షులు జాటోతు సురేష్, యూత్ సభ్యులు వెంకన్న వినోద్ తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్న టీఎన్జీవోస్ కాలనీ2

నేడు పోచమ్మ తల్లి పెద్దపట్నం బోనాలు



నవతెలంగాణ-ఎన్‌జీవోస్‌కాలనీ

గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ హనుమకొండ ప్రాంతం 56వ డివిజన్ టి ఎన్జీవోస్ కాలనీ ఫేస్ 2లో వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్, కార్పొరేటర్ సిరంగి సునీల్‌కుమార్ సహకారంతో నిర్మించిన పోచమ్మ తల్లి దేవాలయ పునఃప్రతిష్ట కార్యక్రమాలు గత మూడు రోజుల నుండి అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. పూర్తిగాశాస్త్రోక్తంగా భక్తి శ్రద్ధలతో పల్లె వాతావరణన్ని ప్రతిబింబించేలా జరుగుతున్న కార్యక్రమాలతో కాలనీ మొత్తం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. గత మూడు రోజుల నుంచి గణపతి పూజ అగ్ని ప్రతిష్ట యాగశాల ప్రవేశం వాస్తు క్షేత్రపాలక ప్రధాన కలశ స్థాపన మరియు వివిధ దేవత సంబంధిత హోమములు గణపతి నవగ్రహ యోగిని,పోచమ్మ తల్లి మూలమంత్ర హవనం, మండప దేవత పూజ యంత్ర ప్రతిష్ట,విగ్రహ ప్రతిష్ట దష్టిగుమ్మం దశదిక్పాలిక బలిహరణం,పూర్ణహుతి కార్యక్రమాలు వేద పండితులచే నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా పోచమ్మ తల్లి ని కొలుస్తూ వేద పండిత బ్రాహ్మణులు, కాలనీవాసులు చేసిన ప్రార్థనలు పాటలతో కాలనీ మొత్తం మార్మోగింది. ఈ సందర్భంగా కాలనీ అభివద్ధి కమిటీ బాధ్యులు మురళీధర్ రెడ్డి రమేష్ పోచమ్మ దేవాలయ కమిటీ బాధ్యులు రాంరెడ్డి, కిషన్‌రెడ్డి, రాచర్ల కిరణ్ మాట్లాడుతూ నేడు ఆదివారం నిర్వహించే పోచమ్మ తల్లి పెద్దపట్నం బోనాల సమర్పణ తో ఈ పూజా కార్యక్రమాలు ముగుస్తాయని తెలిపారు.

హనుమాన్ స్వాములకు దీక్షా

నవతెలంగాణ-వేలేరు

మండల కేంద్రం వేలేరులో హనుమాన్ స్వాములకు దీక్షా కార్యక్రమాన్ని వేలేరు ఉప సర్పంచ్ దంపతులు సులోచన సద్దాం హుస్సేన్ శనివారం ఏర్పాటు చేశారు. మండల కేంద్రంలోని రుద్ర రామేశ్వర స్వామి ఆలయంలో హనుమాన్ జయంతి సందర్భంగా 60 మంది స్వాములకు దీక్షా కార్యక్రమం జరిగింది. అనంతరం సద్దాం హుస్సేన్ మాట్లాడుతూ భిన్నత్వంలో ఏకత్వం పరమత సహనమే అన్నిమతాల పరమావధి అని సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే సిద్ధాంతాన్ని నమ్మి ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు.అలాగే గ్రామంలోని ప్రజలు ఆయురారోగ్యాలతోటి అష్టైశ్వర్యాలతో తులతూగుతూ ఉండాలని ఆ దేవుడిని ఆశీస్సులు ఎల్లవేళలా మాపై ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. కార్యఉకమంలో యువకులు సలీంమాలిక్, హనుమాన్ భక్తులు పాల్గొన్నారు.

శ్రీరామ నామంతో మార్మోగుతున్న ఆత్మకూర్

నవతెలంగాణ-ఆత్మకూర్

ఎంతో భక్తిశ్రద్ధలతో ఆంజనేయ స్వామి మాల ధారణ దీక్ష తీసుకున్న భక్తులు మండల కాలం పాటు నియమ నిష్టలతో పూజలు అనంతరం శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయంలో వేద పండితులు ఆరుట్ల మాధవ మూర్తి పర్యవేక్షణలో హనుమాన్ మాల ధారణ దీక్షా తీసుకున్న భక్తులకు ఇరుముడులు కట్టి గోపాల స్వామి దేవాలయం నుంచి ఆత్మకూర్ జాతీయ రహదారి వరకు మాలధారణ దీక్షాపరులు భక్తి శ్రద్ధలతో శ్రీరామ నామాన్ని స్మరించారు. వాడవాడలా శ్రీరామ నామస్మరణతో శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయం చేరుకొని 10116 మంది భక్తుల చేత హనుమాన్ చాలీసా పారాయణము నిర్వహిస్తామని హనుమకొండ జిల్లా టిటిడి ప్రచార కార్యదర్శి బండి శివప్రసాద్ తెలిపారు.

మోడల్ స్కూల్ టాపర్‌కు సన్మానం



నవతెలంగాణ-కమలాపూర్

మండల కేంద్రంలోని మెండు రాంబాబుస్వర్ణ దంపతుల రెండో కూతురు మెండు వర్షిత స్థానిక మోడల్ జూనియర్ కాలేజీలో ఇంటర్ బైపిసి చదువుకుని 986 అత్యధిక మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది. దీంతో శనివారం ఎంపీటీసీ మెండు రాధికరమేష్ దంపతులు వర్షితను శాలువాతో సన్మానించి రూ.10వేలు అందించి స్వీట్లు పంపిణీ చేశారు.

అన్యాయం జరిగినప్పుడు ఎదిరించాలి

నవతెలంగాణ-కాశిబుగ్గ

గాలికి కొట్టుకుపోయే పార్టీల బెదిరింపులకు భయపడవద్దని, అన్యాయం జరిగినప్పుడు ఎదిరించి పోరాడాలని బీజేపీ వరంగల్ తూర్పు నియోజకవర్గ ఇంచార్జి కుసుమ సతీష్ అన్నారు. శనివారం 13వ డివిజన్ ఎంహెచ్ నగర్ కు చెందిన దామెర మైబు కుటుంబాన్ని బిజెపి నాయకులతో కలిసి కుసుమ సతీష్ పరామర్శించి, నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు జన్ను సుబ్రహ్మణ్యం, జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, సీనియర్ నాయకులు సముద్రాల పరమేశ్వర్, మార్టిన్ లూథర్, రఘునాథ్ రెడ్డి, కోట సతీష్, కోమాకుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

అఖిలను అక్కున చేర్చుకున్న హరితయోగ సాధకులు



నవతెలంగాణ-హన్మకొండ

గత కొద్ది రోజులుగా మతిస్థిమితం లేక తిరుగుతున్న మహబూబాబాద్‌కు చెందిన అఖిలను చేరదీసి సఖి సెంటర్ ద్వారా తిరిగి అప్పగించి తమ మానవత్వాన్ని చాటుకున్నారు హరితయోగ సాధకులు పోషాల శ్రీనివాస్‌గౌడ్ శనివారం హన్మకొండలోని సఖి సెంటర్లో విలేకరులతో వారు మాట్లాడుతూ వరంగల్ రైల్వేస్టేషన్‌లో మతిస్థిమితం కోల్పోయిన అఖిలను శుక్రవారం చేరదీసి వరంగల్‌లోని సఖికేంద్రం ద్వారా వారి బంధువుల అయిన అమ్మమ్మ, మామయ్యల ద్వారా తిరిగి మహబూబాబాద్‌కి పంపించడం జరిగిందని తెలియజేశారు. ఈ సందర్భంగా యోగగురువు మాట్లాడుతూ మన పక్కన ఉన్నటువంటి విషయాన్ని పరిగణలోకి తీసుకొని మనకు వీలైనంత మేరకు సహాయాన్ని అందించటం వల్ల ఎదుటి వ్యక్తులకు ఎంతో తోడ్పాటునందించిన వారమవుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యోగా సాధకులైన రవీంద్ర చారి, కృష్ణలు ఉన్నారు.

క్రీడాకారులు పేర్లు నమోదు చేసుకోవాలి

నవతెలంగాణ-చెన్నారావుపేట

మండల కేంద్రంలోని సిద్ధార్థ పాఠశాలలో 2023 సీఎం కప్‌ను ఈనెల 15,16 తేదీల్లో నిర్వహించే ఆటల పోటీలకు ప్రతి గ్రామపంచాయతీ నుండి క్రీడాకారులు కబడ్డీ మరియు ఖో ఖో ఆటల పోటీలు సోమవారం ఏడు గంటలకు ప్రారంభం అవుతాయని ఈ క్రమంలో క్రీడాకారులు పేర్లు నమోదు చేసుకొని క్రీడలను విజయవంతం చేయాలని ఎంపీడీవో భారతి శనివారం తెలిపారు.

మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని చౌటపల్లిలో శనివారం పిఏసీఎస్ ఆవరణలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఎంపిటిసి మట్టపెల్లి లావణ్యసొసైటీ చైర్మన్ గొర్రె దేవేందర్‌లు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధర కల్పించడం కోసం ప్రత్యామ్నాయంగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని,ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మధుసూదన్ రావు,రైతులు పాల్గొన్నారు.

కర్ణాటకలో విజయంతో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

















నవతెలంగాణ-హసన్‌పర్తి

రాబోయే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ గెలుపు తథ్యమని పెంబర్తి సర్పంచ్ జోరిక పూల జోస్యం చెప్పారు. కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు పట్ల హర్షం వ్యక్తం చేస్తూ గ్రేటర్ వరంగల్ పరిధి 66వ డివిజన్ కేంద్రం హసన్‌పర్తిలో కాంగ్రెస్ విజయోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహెందర్‌రెడ్డి ఆధ్వర్యంలో డీజే సౌండ్ సిస్టంతో టపాసులు పేల్చి, స్వీట్లు పంచి సంబురాలు జరుపుకున్నారు. కర్ణాటకలో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టడంతో మిగతా రాష్ట్రాల్లో కాంగ్రెస్ పటిష్టంగా ఉంటుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ ఎన్నికల్లో హాత్ సే హాత్ జోడో పాదయాత్ర ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని పలువురు కాంగ్రెస్ నాయకులు తమ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బల్సుకూరి శ్రీనివాస్, ఆరెల్లి వెంకటస్వామి, బల్సుకూరి శ్రీనివాస్, తంగెళ్లపల్లి తిరుపతి, వట్టె శ్రీనివాస్‌రెడ్డి, బండ చంటిరెడ్డి, జన్ను రవిందర్, శ్యాం, మైకేల్, పుల్లజార్జీ, కనపర్తికిరణ్, గొర్రెకిరణ్‌లు పాల్గొన్నారు.

చెన్నారావుపేట : మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు భూక్య గోపాల నాయక్ ఆధ్వర్యంలో శనివారం భారీ బాణాసంచాలతో సంబరాలు చేసుకున్నారు. ఈసందర్భంగా గోపాల్ మాట్లాడుతూ కర్ణాటకలో కాంగ్రెస్ ఘనవిజయం సాధించిందని, వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ గవర్నమెం ట్ ఏర్పాటు ఖాయమన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులు, గ్రామ అధ్యక్షుడు తాళ్లపెల్లి నరసయ్య, జిల్లా కార్యదర్శి మొగిలి వెంకటరెడ్డి, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కా ర్యదర్శి మంద యాకయ్యగౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్లు సిద్ధన రమేష్, తప్పెట రమేష్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు అ మీరుద్దీన్, లక్కురాజు, రమేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆత్మకూర్ : కర్ణాటక ఎన్నికల్లో అఖండ విజయం సాధించిన కాంగ్రెస్‌పార్టీ అదే స్ఫూర్తితో తెలంగాణలో విజయఢంకా మోగిస్తామని జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు కమలాపురం రమేష్ అన్నారు. శనివారం ఆత్మకూరు మండల కేంద్రంలోకాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కర్ణాటక గెలుపు సంబరాలను జాతీయ రహదారిపై బాణాసంచా కాల్చి అందరికీ స్వీట్లు పంపిణీ చేసి భారీ బైక్ ర్యాలీని నిర్వహించారు. పాత బస్టాండ్ సెంటర్లో రమేష్ మాట్లాడుతూ తెలంగాణలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని డిక్లేర్ అయింది.ఇదే స్ఫూర్తితో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు రైతు మరియు యూత్ డిక్లరేషన్‌ను ఇంటింటికి తీసుకుపోవాలని పిలుపునిచ్చారు. టిఆర్ఎస్ ప్రభుత్వంలో జరుగుతున్న అవినీతి అక్రమాలను ప్రజలకు తెలియజేయాలన్నారు.9 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రభుత్వ భూములు కబ్జాలు, చెరువులు మాయమయ్యాయని ప్రజలకు తెలియజేసి చైతన్యం చేయాలన్నారు. రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీని భూస్థాపితం చేయడమే లక్ష్యంగా పెట్టుకొని కార్యకర్తలు నాయకులు పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ ర్యాలీలో రాష్ట్ర సర్పంచుల ఫోరం నాయకుడు పర్వతగిరి రాజు, పాక్స్ చైర్మన్ రవీందర్, మాజీ వైస్ ఎంపీపీ ముద్దం సాంబయ్య,యూత్ ప్రధాన కార్యదర్శి సందీప్, సొసైటీ డైరెక్టర్ రేవూరి జయపాల్‌రెడ్డి,దేవరాజు,బూర రాజేందర్,జిల్లా నాయకులు కాడబోయిన రవియాదవ్, బయ్య తిరుపతి, పరికిరాల వాసు, గుండెబోయిన శ్యామ్,పూజారిరాము, జిల్లా వెంకన్న, వెంకటేశ్వర్లు, మత్స్యశాఖ సొసైటీ వైస్ చైర్మన్ కుక్కల రఘు, యువ నాయకులు షరీఫ్, కరీం తదితరులు పాల్గొన్నారు.

దామెర : మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు మన్నెం ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ గెలుపొందిన సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకొని ఆనందాన్ని వ్యక్తం చేస్తూ విజయోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ నేడు కర్ణాటకలో మార్పు మొదలైందని తెలంగాణలో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కేంద్ర రాష్ట్రంలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే పేద ప్రజల బతుకులు మారుతాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పోలెపాక శ్రీనివాస్, దామెర ఉపసర్పంచ్ నాగేశ్వరరావు, మండల ప్రధాన కార్యదర్శి బిక్షపతి, శంకర్, కిన్నెర కోటి, దుబాసి రాజేందర్, రాసమల్ల కిరణ్ పాల్గొన్నారు.

ఐనవోలు : కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో 35 సంవత్సరాల చరిత్రను తిరగరాసి భారీ మెజార్టీని కాంగ్రెస్ పార్టీ సొంతం చేసుకున్న శుభ సందర్భంగా విజయోత్సవం ర్యాలీలో పాల్గొన్న వర్ధన్నపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి నమిండ్ల శ్రీనివాస్. ఐనవోలు మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సమ్మెట మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో టపాసులు పేల్చి ఒకరికొకరు స్వీట్లు తినిపించుకున్నారు. విజయోత్సవ సంబరాలల్లో పాల్గొన్న మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు. ఈ కార్యక్రమానికి హాజరైన పిసిసి మాజీ కార్యదర్శి మార్నేని వెంకటేశ్వరరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ మేట చిరంజీవి, అధికార ప్రతినిధి కొత్తూరు సునీల్ , ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు యాకర సాంబయ్యకిసాన్ కాంగ్రెస్ మం డల అధ్యక్షుడు గ్యాదరిభాస్కర్, మండల,గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయకులు బర్గెల కుమారస్వామి, కటుకూరి బాబు, గ్రామపార్టీ అధ్యక్షులు పైన్ల సంపత్, బండి సంపత్, మాదూరి మల్లేశం,బరిగెల భాస్కర్, గ్రామ ప్రధాన కార్యదర్శి ఆరూరి అశోక్, యూత్ నాయకులు బరిగేల రమేష్, బండి రమేష్, గ్రామ కాంగ్రెస్ నాయకులు ఇల సారపు రాజు కొత్తూరి ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్కతుర్తి : మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ సంబరాలు బస్టాండ్ కూడలివద్ద మండల పార్టీ అధ్యక్షుడు సుఖినేసంతాజీ ఆధ్వర్యంలో, బాణాసంచా పేల్చిఘనంగా సంబరాలు జరుపుకున్నారు. కర్ణాటక అసెంబ్లీ అత్యధిక స్థానాలు గెలవడంతో బాణాసంచా పేల్చి స్వీట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి మండల ప్రధాన కార్యదర్శి గొర్రె మహేందర్, ఎంపిటిసి ఇంద్రసేనారెడ్డి, సర్పంచ్ దాట్లరాముడు, ముప్పు మహేందర్, జోగి రెడ్డి, శనిగర వెంకటేష్, పాక రమేష్, అడ్డూరి కొమురయ్య, యూత్ మండల అధ్యక్షులు.హింగే శ్రీకాంత్, అంబాల శ్రీకాంత్, గొడిశాల నరేష్, గూడెల్లి నవీన్, అంబాల రమేష్, సుక్కినే రాములు, హుస్నాబాద్ నియోజకవర్గ యూత్ ఇంచార్జ్ మండ సుమన్ తదితరులు పాల్గొన్నారు.

శాయంపేట : కర్ణాటక రాష్ట్రంలో జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అఖండ విజయం సాధించడంతో శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్‌సెంటర్లో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతిని ప్రజలు గుర్తించి, కాంగ్రెస్ పార్టీతోనే బడుగు బలహీన వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని ఆలోచనతో విజయం కట్టబెట్టారని ఆకాంక్షించారు. కర్ణాటక ప్రజలకు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం పట్ల ప్రజలు పూర్తి వ్యతిరేకతతో ఉన్నారని, రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు జరిగినా కేసీఆర్ ప్రభుత్వానికి ప్రజలేచరమగీతం పాడి కాంగ్రెస్ పార్టీకి అధికారం కట్టబెడతారని ఆశాభావం వ్యక్తం చేశారు. దేశంలో కూడా కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వస్తుం దని అన్నారు. ఈ కార్యక్రమంలో చిందంరవి, మారపల్లి రవీందర్, చింతల భాస్కర్, ప్రపంచ రెడ్డి, ప్రకాష్, రమేష్, రఫీ, రవిపాల్, కట్టయ్య రాజు, జగన్, సతీష్, రవి, మార్కండేయ, శంకర్,సదానందం,పరమేశ్వర్,రాజేందర్,విష్ణు పాల్గొన్నారు.

పర్వతగిరి : తెలంగాణలో కూడా కర్ణాటక ఫలితాలే పునరావతం అవుతాయని కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం పట్ల పర్వతగిరి మండల కేంద్రంలో పార్టీ శ్రేణులు బాణాసంచా కాల్చి, సంబురాలు జరుపుకున్నారు.అనంతరం కాంగ్రెస్ నాయకులు మాట్లాడారు. దేశంలో బిజెపి కాలం చెల్లిందని, కర్ణాటక ప్రజలు ఇచ్చిన తీర్పు తో బీజేపీ పని భారతదేశంలో అంతమైపోతుందని, త్వరలోనే దేశం మొత్తంమీద బీజేపీని ప్రజలే ప్రజాస్వామ్య పద్ధతిలో అంతం చేస్తారన్నారు. ప్రజల మధ్య మత చిచ్చు పెట్టి, యువత కి భవిష్యత్తు లేకుండా చేసి దేశాన్ని అన్ని రంగాల్లో వెనక్కి నెట్టివేచారని, దేశాన్ని తన దోస్తు ఆదానికి కట్టబెట్టి దేశ ప్రజల జీవితాల్లో చీకట్లు నింపుతున్న మోదీని సాగనంపాల్సిన సమయమొచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కందికట్ల అనిల్, అన్నారు. పర్వతగిరి ఎంపీటీసీ బొట్ల మహేంద్ర, ఎస్సీ సెల్ మండల కన్వీనర్ నరుకుడు రవీందర్,నాయకులు కంటెం సుధాకర్, కట్ల శ్రీనివాస్, లోకేష్, ప్రశాంత్, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కాజీపేట : కుల మతాల పేరుతో దేశ ప్రజల మధ్య చిచ్చుపెడుతున్న బీజేపీకి కర్ణాటక ప్రజలు బుద్ధి చెప్పారని ఉమ్మడి వరంగల్ జిల్లా డీసీసీబీ మాజీ చైర్మన్ జంగా రాఘవరెడ్డి అన్నారు. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించిన నేపథ్యంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గం కాజీపేట చౌరస్తాలో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు నిర్వహించారు. టపాసులు కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జంగా రాఘవరెడ్డి మాట్లాడుతూ ప్రజా, కార్మిక, కర్షక వ్యతిరేక పాలన సాగిస్తున్న ప్రధాని మోడీకి కర్ణాటక ప్రజలు చురకలు అంటించారనన్నారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన అనేక ప్రభుత్వ రంగ సంస్థలను బడా పెట్టుబడిదారులకు అప్పనంగా అమ్మేస్తూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న మోడీకి కర్ణాటక ఎన్నికల ఫలితాలతో రాబోయేది గడ్డుకాలమేనన్న విషయాన్ని స్పష్టం చేస్తున్నాయనన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రతో ప్రజల్లో చైతన్యం వచ్చిందని, రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ విజయం సాధించడం ఖాయమనన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే వరంగల్ సభలో రైతు డిక్లరేషన్, హైదరాబాద్ సరూర్‌నగర్ సభలో చేసిన యూత్ డిక్లరేషన్‌ను అమలు చేస్తామనన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జక్కుల రవీందర్‌యాదవ్, విజయశ్రీరాజాలి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రేపల్లె రంగనాథ్, మాజీ కార్పొరేటర్ తొట్ల రాజుయాదవ్,గుర్రపుకోటేశ్వర్, బోయిని కుమార్‌యాదవ్, స్టేట్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ బైరబోయిన రమేష్, ఎంపీటీసీ దేవేందర్‌రెడ్డి, కాంటెస్ట్ కార్పొరేటర్ సందెల విజయ్, బైరి లింగం, ఇమ్మడి బాబు, రాజారపుస్వామి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రావుల విద్యాసాగర్, జయకర్, సుధాకర్, నాగేశ్, సత్యవరం మధుకర్, కుర్ల మోహన్, డివిజన్ అధ్యక్షులు మహిముద్, మహేందర్ రెడ్డి, కొప్పుల నవీన్, కిషన్, బొంద్యాల్, యాసిన్, ప్రశాంత్, రేవంత్, చిన్న నర్సింగ్, రాజు, దాస్, రవి, విజయ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

బైరి సోని మృతికి ప్రభుత్వమే బాధ్యత వహించాలి

నవతెలంగాణ-చెన్నారావుపేట

గత 15 రోజులుగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగ భద్రత కోసం ఆందోళన చేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులను పర్మినెంట్ చేయక పోగా, అభద్రతాభావంతో ఆత్మహత్య చేసుకున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శి బైరి సోని మతికి బీఆర్ఎస్ ప్రభుత్వమే నైతిక బాధ్యత వహించాలని ఎంసీపీఐయు మండల నాయకులు జన్ను రమేష్ డిమాండ్ చేశారు . శనివారం మండల కేంద్రంలో ఎంసీపీఐయు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే కాంట్రాక్ట్ , ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాలు అనేవి ఉండవని మొత్తం అన్నిరంగాలను పర్మినెంట్ చేస్తామని నమ్మబలికి నేడు అధికారంలోకి వచ్చి 9 ఏళ్ల గడిచినప్పటికీ నేటికీ ఆచరణకు నోచుకోకపోవడం శోచనీయమన్నారు. బైరి సోనీ మతికి వ్యక్తిగత సమస్యలే కార ణం అంటూ ప్రభుత్వం మీద మచ్చ తుడిచేసుకోవడం కోసం అభాండాలు వేయ డం ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమన్నారు. ఇప్పటికైనా జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమస్యలను వెంటనే పరిష్కరించి వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని, వారి డిమాండ్లను వెంటనే నెరవేర్చాలన్నారు. బైరి సోనీ కుటుంబా నికి రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, వారి కుటుంబంలో ఒకరికి ఉద్యో గం ఇవ్వాలన్నారు. వారి సమస్యలను పరిష్కరించకపోగా వారిని భయభ్రాం తులకు గురిచేస్తూ వెంటనే విధుల్లో చేరాలని హెచ్చరించడం సరికాదన్నారు.

మృతుని కుటుంబానికి బియ్యం పంపిణీ

నవతెలంగాణ-టేకుమట్ల

మండలంలోని సోమనపల్లి గ్రామానికి చెందిన గుర్రపు ఆగయ్య ఇటీవల మృతిచెందగా కుటుంబ సభ్యులను శనివారం సర్పంచ్ ఉద్దమారి మహేష్ పరామర్శించి 50 కిలోల బియ్యం అందజేశారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మంద రవీందర్, మంద రవి, చిక్కుల్ల రవి, అబ్బెంగుల పోషాలు, చుంచు ప్రకాష్, కొత్తపల్లి సంపత్, గొల్లపెల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పెట్రోల్ పోసుకొని యువకుడి ఆత్మహత్యాయత్నం

నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రానికి చెందిన పెండ్యాల శివకుమార్ (25) శనివారం రాత్రి పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నం చేసుకున్నాడు. తెలిసిన వివరాల ప్రకారం శివకుమార్ మానసికంగా ఉండేవాడు ఈ క్రమంలో శనివారం సాయంత్రం ఒక మండవ వద్దకు వెళ్లి పెట్రోల్ పోసుకుని తగలబెట్టుకున్నాడు. గమనించిన స్థానికులు ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన పరిస్థితి విషమంగా ఉంది.

సీఎం కప్ క్రీడలను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-చిట్యాల

సీఎంకప్ క్రీడోత్సవాలను క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఎంపీడీవో రామయ్య కోరారు. ఈ మేరకు మండల కేంద్రంలోని పిఎసిఎస్ ఆవరణలో ఉన్న క్రీడా మైదానాన్ని ఆయన పరిశీలించారు. ఈనెల 15నుండి 17 వరకు క్రీడోత్సవాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. క్రీడాకారులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలని చెప్పారు. ఎంపీడీవో వెంట ఎంపీఓ రామకృష్ణ, పీఈటీలు లింగయ్య, స్వరూపారాణి, సాంబరాజు, సమ్మయ్య, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

నవతెలంగాణ-చిట్యాల

యాదవకులం పేరుతో మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడానికి నిరసిస్తూ టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను యాదవ సంఘం మండల శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో శనివారం దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు కాట్రేవుల కుమార్ యాదవ్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి బేషరతుగా క్షమాపణచెప్పాలనిడిమాండ్‌చేశారు. ఈకార్యక్రమంలో నాయకులు మర్రి నరేష్‌యా దవ్, గొడుగు విజేందర్, బుట్టి ఉపేందర్, రమేష్, కుమార్, రామచందర్, హరీష్, రాజ కొమురయ్య యాదవ్ పాల్గొన్నారు.

విజయంతో కాంగ్రెస్ నేతల సంబరాలు

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడంతో శనివారం మండల కేంద్రంలో బస్టాండ్ కూడలివద్ద కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆకుతోట కుమారస్వామి ఆధ్వర్యంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ సంబరాల్లో టిపిసిసి సభ్యులు నియోజకవర్గ ఇంచార్జి గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కర్ణాటకలో కాంగ్రెస్‌పార్టీ విజయంపేద ప్రజల విజయమన్నారు. రాబోయే రోజుల్లో కర్ణాటకలో జరిగిన ఫలితాలు తెలంగాణలో కూడా రిపీట్ అవుతాయన్నారు. రాహుల్ జోడో యాత్ర ఫలితమే ఈవిజయమన్నారు.కుట్ర పూరిత రాజకీయాలకు ప్రజలు చరమగీతం పాడారన్నారు.రాహుల్ జోడో యాత్రతో మార్పు మొదలైందని రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు రమేష్,రాజు, రఫీ, మహేందర్, ప్రసాద్, శ్రీనివాస్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

మహదేవపూర్ : కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ విజయం అది పేద ప్రజల విజయమని, కర్ణాటక ఫలితాలే రేపు డిసెంబర్ నెలలో తెలంగాణలో కూడా రిపీట్ అవుతాయని మహదేవపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. కర్ణాటక ఎన్నికల ఫలితాల్లో విజయం సాధించడంతో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు టపాసులు కాల్చి, మిఠాయిలు తినిపించుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్బర్ ఖాన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాబు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కటకం అశోక్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు అస్రార్ ఖురైషి, ఎంపీటీసీ ఆకుతోట సుధాకర్, సర్పంచ్‌లు కోట సమ్మయ్య, అశోక్ రావు, రావిచందర్, శ్రీనివాస్ రెడ్డి, హబీబ్, ప్రణయ్ మెహరాజ్, శంకర్, నయీమొద్దీన్ మల్లేష్, రాజేష్, రంజిత్‌రెడ్డి, సది, మొహమ్మద్, కష్ణమోహన్, రఫ్‌ముఖీష్, సోహెల్ తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల : కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని, అదే తరహాలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని టీపీసీసీ సభ్యుడు, నియోజకవర్గ ఇన్చార్జి గండ్ర సత్యనారాయణరావు జోస్యం చెప్పారు. కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక సీట్లను కైవసం చేసుకున్న సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు గూట్ల తిరుపతి ఆధ్వర్యంలో నాయకులు బాణాసంచా పేల్చి స్వీట్లు పంచుకుని సంబరాలు జరుపుకున్నారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గండ్ర సత్యనారాయణ రావు హాజరై మాట్లాడుతూ కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల కోసం ప్రధాని మోడీప్రచారం చేపట్టినప్పటికీ ఆ రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి గెలిపించారని గుర్తు చేశారు. కర్ణాటక రాష్ట్ర ప్రజలకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. సీఎం కేసీఆర్ రాష్ట్రంలో కుటుంబ పాలన కొనసాగిస్తున్నారని, రైతులు, ఉద్యోగులు, కార్మికులు, నిరుద్యోగులు, కేసీఆర్ పాలనపై విసిగెత్తి పోయారని అన్నారు. యూత్ డిక్లరేషన్ యువతలో పెను మార్పు తీసుకురానిందని చెప్పారు .రైతులు, మేధావులు, కవులు, కళాకారులు, ప్రజలు, నిరుద్యోగ యువతీ యువత బిజెపి, బిఆర్ఎస్ పార్టీల మోసాలను గ్రహించి రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాలని కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా, మండల, నాయకులు ముకిరాల మధు వంశీకష్ణ, గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ, శ్రీనివాస్ నాయక్, మూల శంకర్ గౌడ్, చిలుకల రాజ కొండయ్య, దొడ్డి కిష్టయ్య, పిఎసిఎస్ మాజీ వైస్ చైర్మన్ బుర్ర శ్రీనివాస్, సర్పంచ్ గజ్జి రవి, ఎంపీటీసీ అనిల్, నాయకులు కుమార్, బుర్ర లక్ష్మణ్ గౌడ్, మార్కండేయ, రాజమౌళి, సాంబశివుడు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

టేకుమట్ల : తెలంగాణలో రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీయే అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ అన్నారు. కర్ణాటకలో అత్యధిక మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ గెలుపొందినందు కుగాను శనివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బాణాసం చా కాల్చి, స్వీట్లు పంపిణీ చేస్తూ సంబరాలు జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి వైనాల రవీందర్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మోతె రాజమౌళి, దాసారపు సదానందం, మచ్చ ప్రభాకర్, శాస్త్రాల కిరణ్, జంగ మధుకర్, అంతనగిరి రమేష్, తిప్పనవేన బాలయ్య, నానవేణి రాజు, గోనేపల్లి సంపత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులకు కీర్తిరెడ్డి ఆశీర్వాదం

నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట గ్రామానికి చెందిన సింగిరికొండ వెంకటనారాయణ కూతురు శ్రీజ అరుణ్ వివాహం హనుమకొండలోని నాని గార్డెన్స్ లో ఆదివారం జరిగింది. మండలంలోని గట్లకానిపర్తి గ్రామానికి చెందిన అనంతుల సందీప్ మోహితారాణి రిసెప్షన్ కార్యక్రమం జరిగింది. ఈ వివాహ వేడుకలకు బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి, భూపాలపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ చందుపట్ల కీర్తిరెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆమె వెంట సీనియర్ నాయకులు గంగుల రమణారెడ్డి, గూడ రాఘవేంద్ర శర్మ, స్రవంతి, మండల ప్రధాన కార్యదర్శి నరహరిశెట్టి రామకృష్ణ, నాయకులు మహేష్, శివ, ఎర్ర రాకేష్ రెడ్డి పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల చేయూత

నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట గ్రామానికి చెందిన జుంగ శ్రీనివాస్ అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మరణించాడు. శ్రీనివాస్ దశదినకర్మను పురస్కరించుకొని ఆదివారం ఆయనతోపాటు 1989-90 పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు సందర్శించి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. రూ. 5 నగదు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కూతురు రమేష్, ఎండి.రఫీ, పెంబర్తి రాజు, అక్కినపల్లి యాకయ్య, మామిడి రాజు, బలిజె వేణు, మసికె సదయ్య, తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనం ఢీకొని తీవ్రగాయాలు



నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని చౌటపల్లిలో బైక్ ఢీ కొని పసునూరి జంపయ్య కు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం జంపయ్య తన సైకిల్‌ను తోసుకుంటూ తన ఇంటికి వస్తున్న క్రమంలో వరంగల్ నుండి పర్వతగిరికి బైక్ మీద వస్తున్న శరత్ అతివేగంగా జంపయ్యను ఢీ కొట్టడంతో కాళ్లు విరిగి తీవ్ర గాయాలు అయ్యాయి. శరత్‌కు కూడా గాయాలు కావడంతో స్థానికులు 108లో ఆసుపత్రికి తరలించారు.

ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి విరాళం



నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని ఏనుగల్లులో ఆంజనేయస్వామిఆలయ నిర్మాణానికి రూ.1లక విరాళం అందజేస్తున్నట్లు కాంగ్రెస్ నాయకుడు చుంచు రవీందర్ తెలిపారు. హనుమాన్ మాలదారుల ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఆలయ నిర్మాణంలో భాగంగా తన వంతుగా విరాళం అందజేస్తానని ముందుగా రూ.10 వేలు అందజేస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్‌స్టేట్ కన్వీనర్ కూరాకుల భారతి, సీనియర్ నాయకురాలు తొర్రి పద్మ, ధోని సంపత్ తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్ దీక్ష స్వాములతో శోభాయాత్ర

చెన్నారావుపేట:మండల కేంద్రంలోని శ్రీప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం నుంచి హనుమాన్ దీక్ష స్వాములతో శోభయాత్రను ఘనంగా నిర్వ హించారు. గ్రామ హనుమాన్ దీక్ష సేవ సమితి పబ్బతి సంజీవరెడ్డి, కుసుమ సు రేష్ ఆధ్వర్యంలో శనివారం స్వాములతో ఇరుముడి కార్యక్రమానికి బయలుదేరారు.

సదరం సర్టిఫికెట్ కొరకు జనం ఎదురు చూపు..?

ఏళ్లు గడుస్తున్న అందని అవకాశం

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

2014 తెలంగాణ ఏర్పడిన తరువాత కాంగ్రెస్ హయాంలో ఉన్న 200 రూపాయల సామాజిక పెన్షన్ వెయ్యి, వికలాంగుల పెన్షన్ 1500 చేశారు. 2018 రెండోసారి అధికారంలోకి వచ్చిన తెలంగాణ ప్రభుత్వం సా ధారణ పెన్షన్ 2016, వికలాంగులకు 3016 రూపాయల చొప్పున అమలు చేస్తున్నది.వికలాంగ ధ్రువీకరణ సర్టిఫికెట్ ఉంటేనే పెన్షన్ మంజూరు చేస్తున్నారు. గత ప్రభుత్వం హయాంలో నిర్దేశించిన ప్రభుత్వ ఆసుపత్రుల నుండి నిర్ణీత సమయం కేటాయించి ఆయా రంగాలకు చెందిన వైద్యులు పరీక్షించి ఫిజికల్ డిసిబులిటీ సర్టిఫికెట్ మంజూరు చే సిది. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత జిల్లాలో వైద్యుల ద్వారా సదరం క్యాంప్ ఏర్పాటు చేసి నిర్ణయించబడిన తేదీలలో ప్రభుత్వ ఆసుపత్రిలో సర్టిఫికెట్లు ఇస్తున్నారు. ఇందుకుగాను సర్టిఫికెట్ పొందాలనుకునేవారు మీ సేవలో ఆన్లైన్ దరఖాస్తు చేసుకోవాల్సి ఉంది. గత కొంతకాలంగా సదరం క్యాంపు ద్వారా అందిస్తున్న సర్టిఫికెట్ల సంఖ్యను కుదించారు. దీని ద్వారా సదరన్ క్యాంపు సర్టిఫికెట్ పొందాలని అనుకున్న వారికి నిరాశే మిగులుతున్నది. ప్రమాదాల బారిన పడినవారు, ఇతరత్రా ఆరోగ్య రీత్యా అంగ వైకల్యం ఏర్పడిన వారు సర్టిఫికెట్ కొరకు ఏళ్ల తరబడి ఎదురు చూడవలసి వస్తుంది. ప్రభుత్వం పరిమిత సంఖ్యలో సర్టిఫికెట్లు మంజూరి చేయడం వల్ల అర్హత ఉన్న లబ్ధిదారులు ప్రయోజనం పొందలేకపోతున్నారు. ప్రభుత్వం సదరం క్యాంపు తేదీ ప్రకటించగానే సంవత్సరాల తరబడి మీసేవ చుట్టూ తిరుగుతున్న పరిస్థితి నెలకొంటుంది.ప్రజలుసదరన్ క్యాంపు సర్టిఫికెట్ల పరిమితిని ఎత్తివేయాలని కోరుతున్నారు. స్లాట్ బుకింగ్ కూడ వారం రోజుల పాటు అవకాశం ఉండాలని అంటున్నారు. కాలపరిమితికి ఇచ్చిన సర్టిఫికెట్లకు రెన్వలను క్యాంపుతో సంబంధం లేకుండ అందజేయాలని సంబంధిత బాధితులు కోరుతున్నారు. రెన్యువల్ సమయం అయిపోయిన తర్వాత స్లాట్ బుక్ చేయుటకు అవకాశంలేకపోవడంతో నెలల తరబడి వారి పెన్షన్ పొందలేకపోతున్నా మని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటువంటి సమస్యలపై సమగ్రంగా చర్చించి సంబంధిత లబ్ధిదారులకు అనుకూలంగా ఉండే విధంగా అమలు చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.



మీసేవ ద్వారా ఒక్కరికే స్లాట్ బుక్ చేయగలిగిన : మీసేవ నిర్వహకులు, పాలకుర్తి : పొన్నాల శోభన్ బాబు



జనగామ జిల్లాకు 40 మందికి సదరన్ క్యాంపు స్లాట్ బుక్ చేయుటకు అవకాశం కల్పించారు. మాకు ఇచ్చిన సమయంలో ఒక్కరికి మాత్రమే స్లాట్ బుక్ చేయగలిగినాను. ఇంతలో సమయం అయిపోయింది.ప్రభుత్వం నిర్దేశించిన వారి సంఖ్య కూడ అయిపోయింది. అప్పటికే మీ సేవకు 20 మంది వరకు వచ్చి ఉన్నారు. వారంతా తిరిగి నిరాశతో తిరిగి పోయారు. ఎక్కువ మందికి అవకాశం కల్పించే విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలి.

సర్టిఫికెట్ ఇచ్చారు పెన్షన్ రాలేదు : నాందేటి సోమయ్య, బమ్మెర



2019లో నాకు 45 శాతంతో రంగుల సర్టిఫికెట్ ఇచ్చారు.రెండు సంవత్సరాల కాలపరిమితికి సర్టిఫికెట్ ఇచ్చారు.నాకు పెన్షన్ మంజూరు కాలేదు. రెండు సంవత్సరాల కాలం అనేది కాలపరిమితి అయిపోయినది. సర్టిఫికెట్ రెన్యువల్ చేసుకుందామని పోతే మీ సేవలో స్లాట్ బుకింగ్ కాదు అంటున్నారు. మీకు గతంలో సర్టిఫికెట్ వచ్చింది కనుక స్లాట్ బుకింగ్‌కు ఆన్లైన్ తీసుకోవడం లేదని మీసేవ వారు అంటున్నారు. పెన్షన్ మంజూరి కాకుండానే కాల పరిమితి ముగిసింది. నా సమస్య ఎవరికీ చెప్పుకోవాలో అర్థం కావడం లేదు. ఉన్న సర్టిఫికెట్‌ను గవర్నమెంట్ రెన్యువల్ చేసి పెన్షన్ మంజూరు చేయాలి.

స్లాట్ బుక్ చేద్దామని ఎన్నిసార్లు పోయినా అవకాశం రాలే : దొంతర పోయిన సుగుణమ్మ, బమ్మెర



సంవత్సర కాలంగా మీసేవ చుట్టూ తిరుగుతున్నాను.ఎప్పుడు సదరన్ క్యాంపు స్లాట్ బుక్ చేద్దామనిఅనుకున్న అవకాశం దొరకడం లేదు. ఎప్పుడు పోయినా టైం అయిపోయింది అంటున్నారు.ప్రభుత్వం ఇచ్చిన లబ్ధిదారుల సంఖ్య పరిమితి అయిపోయింది అంటున్నారు. ఇప్పటికైనా క్యాంపు స్లాట్ బుక్ చేయుటకు లబ్ధిదారులకు ఉపయోగపడే విధంగా సమయం కేటాయించి సర్టిఫికెట్ మంజూరు చేయాలి.

రెన్యువల్‌కు క్యాంపుతో సంబంధం లేకుండా సర్టిఫికెట్లు ఇవ్వాలి: దివ్యాంగుల సేవా సమితి ప్రధాన కార్యదర్శి, మంద ఎల్లయ్య



జిల్లా కలెక్టర్, డిఆర్‌డిఏ సంయుక్తంగా వికలాంగులకు ఇచ్చిన సర్టిఫికెట్ రెన్యువల్‌ను కాల పరిమితి అయిపోగానే సంబంధిత వైద్యాధికారులతో పరీక్షించి సర్టిఫికెట్ రెన్యువల్ చేయాలి. క్యాంపు స్లాట్ బుకింగ్‌కు వారం రోజుల సమయం ఉండాలి. విడతల వారీగా కేటాయించి లబ్ధిదారులందరికీ ప్రయోజనం ఉండే విధంగా అమలు చేయాలి.

ప్రజల్లోకి... పార్టీలు...!

వేడెక్కిస్తున్న రాజకీయం

ఎన్నికలను తలపిస్తున్న కార్యక్రమాలు

ఎక్కడ చూసినా గెలుపు ఓటమిలపై చర్చలు

నవతెలంగాణ-తొర్రూరు

ఎన్నికలకు మరో ఆరు నెలలు మాత్రమే గడువు ఉండడంతో జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గంలో ఎన్నికల వాతావరణం వేడెక్కింది. పార్టీలు వరుస కార్యక్రమాలు చేపడుతుండడంతో గ్రామీణ ప్రాంతాల్లో సైతం ఎన్నికల వాతావరణం తలపిస్తున్నది. అన్నిపార్టీలు ప్రజలకు దగ్గరయ్యే కార్యక్రమాలు చేస్తున్నాయి. దీంతో వచ్చే ఎన్నికల్లో పోటీ చేసే ఆశావాహులు కార్యక్రమాల్లో బిజీబిజీగా గడుపుతున్నారు. ఇప్పటి నుంచే ప్రజల్లోకి మమేకం కావాలని ఎవరికి వారే ప్రజలను చైతన్యపరిచే కార్యక్రమాలు చేస్తూ ముందుకు సాగుతున్నారు. దీంతో పాలకుర్తి నియోజకవర్గంలో ఎన్నికల వాతావరణం నెలకొంది.పాలకుర్తి నియోజకవర్గం మూడు జిల్లాలకు వ్యాపించి ఉంది. నియోజకవర్గంలో ఆరు మండలాలు ఉన్నాయి. తొర్రూరు, పెద్ద వంగర మండలాలు మహబూబాబాద్ జిల్లాలో ఉండగా, రాయపర్తి మండలం వరంగల్ రూరల్ జిల్లాలో, దేవరుప్పుల, కొడకండ్ల, పాలకుర్తి మండలాలు జనగామ జిల్లా పరిధిలో ఉన్నాయి. పాలకుర్తి నియోజకవర్గంలో రానున్న అసెంబ్లీ ఎన్నికలపైనే చర్చ జరుగుతుంది. బీఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యేల అందరికీ తిరిగి టికెట్లు ఇస్తామని గులాబీ బాస్, సీఎం కేసీఆర్ ప్రకటించడంతో పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే, మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తిరిగి పోటీలో ఉండనున్నారు. కాంగ్రెస్, బిజెపి పార్టీలో ఇంతవరకు తమ అభ్యర్థులను ప్రకటించక పోవడంతో ఆ పార్టీలో గందరగోళ పరిస్థితి నెలకొంది. ఏ పార్టీ నుండి ఎవరు పోటీ చేస్తారు. ఏ పార్టీ.. ఏ పార్టీతో కలిసి పొత్తు పెట్టుకుంటుంది. ఎవరికి టికెట్ వస్తుంది. ఎవరు బరిలో ఉంటారు. ప్రధానంగా ఎవరెవరికి పోటీ ఉంటుంది. ఎవరు గెలిచే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి అనే అంశాలపై ప్రధానంగా చర్చ నడుస్తుంది. ప్రధాన పార్టీలు ఇప్పటికే జనంలో కలిసేందుకు పలు కార్యక్రమాలు చేపడుతూ ఓటర్లను మచ్చిక చేసుకుంటున్నారు.

ఆత్మీయ సమ్మేళనంతో బీఆర్ఎస్ ప్రజల్లోకి...

రాబోయే అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఎమ్మెల్యేలు, మంత్రులు, ప్రజా ప్రతినిధులు నియోజకవర్గంలోనే ఉండాలని సీఎం కేసీఆర్ ఇటీవల ఆదేశించారు. ప్రజల్లో మమేకమై కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఇందులో భాగంగానే బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే, మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆధ్వర్యంలో మండలాల వారీగా, గ్రామాల వారీగా పాలకుర్తి నియోజకవర్గంలో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాలు చేపట్టింది. మండలాల, గ్రామాల వారీగా ఆత్మీయ సమ్మేళనాలు జోరందుకున్నాయి. ఈ సమ్మేళనంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 24 గంటల కరెంటు, రైతు బీమా, రైతు బంధు, మిషన్ భగీరథ తాగునీరు, కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్, దళిత బంధు వంటి సంక్షేమ పథకాలను వివరించి వాటిని క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళుతున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ పార్టీల నుండి బీఆర్ఎస్ పార్టీలో చేరికలు జరిగాయి. గులాబీ క్యాడర్లో కొత్త ఉత్సాహాన్ని నింపారు.

జన చైతన్య యాత్రలు, మహాసభలతో కమ్యూనిస్టులు...

వచ్చే ఎన్నికల్లో చట్టసభల్లో ప్రాతినిధ్యం వహించాలనే లక్ష్యంతో ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటాలు చేస్తూ సిపిఎం పార్టీ జనంలో మమేకమయ్యేందుకు అనేక కార్యక్రమాలు చేపట్టింది. గ్రామస్థాయిలో పార్టీని ప్రతిష్ట పరిచేందుకు శాఖల నిర్మాణం చేశారు. అదేవిధంగా ప్రజా సంఘాల నిర్మాణం చేపట్టారు. గ్రామాల వారీగా నెలకొన్న ప్రాథమిక సమస్యల పై, ప్రజా సమస్యల పై రాజీలేని పోరాటం చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం దిశా నిర్దేశం చేశారు. మహబూబాబాద్‌లో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేశారు. సిపిఎం జిల్లా నాయకులు బొల్లం అశోక్, మండల కార్యదర్శి మహమ్మద్ యాకూబ్, సిఐటియు మండల కార్యదర్శి జమ్ముల శ్రీనివాస్, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు తమ్మెర విశ్వేశ్వరరావు, సిపిఐ (ఎంఎల్) ప్రజాపంథా డివిజన్ కార్యదర్శి కొత్తపల్లి రవి ఆధ్వర్యంలో డివిజన్ కేంద్రంలో ప్రజా సమస్యల పోరాట వేదిక ఏర్పాటు చేసి స్థానిక సమస్యలపై పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహించారు.

నియోజకవర్గంలో సీపీఎం జన చైతన్య యాత్రలు నిర్వహించి ప్రధాన పట్టణాల్లో బహిరంగ సభల ద్వారా కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించి వారిని చైతన్యపరిచారు. తొర్రూరు మండలంలోని కప్పూర్యా తండాలో 50 కుటుంబాలు, గుర్తురు గ్రామంలో 15 కుటుంబాలు, అమ్మపురం గ్రామంలో 15 కుటుంబాలు, మెలికట్ట గ్రామంలో 10 కుటుంబాలు వివిధ పార్టీల నుండి సిపిఎం పార్టీలో చేరారు. సిపిఎం క్యాడర్లో నూతన ఉత్సాహం వచ్చింది.

ఆత్ సే హాత్ జోడు యాత్రతో కాంగ్రెస్...

ఇటీవల ఏఐసీసీ నేత రాహుల్ గాంధీ చేపట్టిన ఆత్సే హాత్ జోడో యాత్రను రాష్ట్రవ్యాప్తంగా చేపట్టాలని ఆదేశించారు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా హాత్సే హాత్ జోడు యాత్రలను చేపట్టాలని పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఆదేశించారు. పాలకుర్తి, దేవరుప్పుల మండలాల్లో రేవంత్ రెడ్డి పాదయాత్ర చేయగా, రాయపర్తి, కొడకండ్ల, తొర్రూరు మండలాల్లో కాంగ్రెస్ నాయకులు రచ్చబండ కార్యక్రమాలు నిర్వహించి వరంగల్‌లో జరిగిన రాహుల్ గాంధీ డిక్లరేషన్‌లో పేర్కొన్న అంశాలను ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతులకు రెండు లక్షల రుణమాఫీ, 15000 రైతుబంధు, ఇంటి నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయలు కాంగ్రెస్ ప్రకటించింది. వీటిని వివరిస్తూ ప్రజల్లో చైతన్యం నింపారు.

శక్తి కేంద్రాలపై బీజేపీ దృష్టి...

ఈ సారి ఎలాగైనా రాష్ట్రంలో అధికారం చేపట్టాలని లక్ష్యంతో ఉన్న బీజేపీ క్షేత్రస్థాయిలో పార్టీని పటిష్ట పరుస్తుంది. బిజెపి జిల్లా అధ్యక్షుడు వద్దిరాజు రామచంద్రరావు, నియోజకవర్గ కన్వీనర్ పూసల శ్రీమాన్, పాలకుర్తి నియోజకవర్గం ఇన్చార్జి పెదకాని సోమయ్య ఆధ్వర్యంలో భూతుల వారీగా శక్తి కేంద్రాలను ఏర్పాటు చేసి కార్యకర్తలకు శిక్షణ ఇచ్చి ఎన్నికలకు సిద్ధం చేస్తున్నారు. ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించే విధంగా కార్నర్ మీటింగులు చేపట్టారు.

ఓటర్ జాబితా సవరణకు పటిష్ట చర్యలు : తహసీల్దార్ రమేష్ బాబు

నవతెలంగాణ-పెద్దవంగర

ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మండల వ్యాప్తంగా ఓటరు జాబితా ప్రత్యేక సవరణకు పటిష్ట చర్యలు చేపట్టినట్లు తహశీల్దార్ గట్ల రమేష్ బాబు తెలిపారు. శనివారం మండల కేంద్రంలో ఒకే ఇంట్లో ఆరు కంటే ఎక్కువ ఓట్లు కలిగి ఉన్న ఇండ్లను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. అందుకు గల కారణాలు తెలుసుకుని, ఓటరు జాబితా సవరణ గురించి ఓటర్లకు వివరించారు. అనంతరం తహశీల్దార్ మాట్లాడుతూ..ఒకే ఇంట్లో ఆరు కంటే ఎక్కువ ఓట్లు కలిగి ఉన్నట్లయిత్తే వాటిని బీఎల్ఓలు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నారని తెలిపారు. జాబితా ప్రకారం ఇంటిని పరిశీలించి, ఇంటి నెంబర్ ను ఆన్లైన్లో నమోదు చేస్తున్నామని పేర్కొన్నారు. మరణించిన ఓటర్ వివరాలను జాబితా నుండి తొలగించడంతోపాటుగా, రెండు ప్రాంతాల్లో ఓటు కలిగి ఉన్నట్లయితే తొలగించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ భూక్య లష్కర్, కారోబార్ కుమారస్వామి, బీఎల్ఓలు పాల్గొన్నారు.



ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు ఉపయోగించుకోవాలి

నవతెలంగాణ-ములుగు

ములుగు మండలంలోని రాయిని గూడెం, సర్వాపూర్ గ్రామాలలో సహకార సంఘం ఆధ్వర్యంలో శనివారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే సీతక్క ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో మద్దతు ధరకు రైతులు అమ్ముకోవాలి దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు అని మిల్లర్లు రైతుల పై కోత విధించి ఇబ్బందులు పెడితే సహించేది లేదని సీతక్క అన్నారు.

ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు, నియోజక వర్గ కో-ఆర్డినేటర్ గొల్లపెల్లి రాజేందర్ గౌడ్, మండల అధ్యక్షులు ఎండీ చాంద్ పాషా, వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఆకు తోట చంద్ర మౌళి,సహకార సంఘం చైర్మన్ బొక్క సత్తి రెడ్డి, వైస్ చైర్మన్ మర్రి రాజు, మండల ఉపాధ్యక్షులు అర్షం రఘు, సహకార సంఘం డైరెక్టర్లు భాగ్య, రమేష్, బొయినీ రాజు,సత్య నారాయణ రావు,మైనార్టీ సెల్ జిల్లా కార్యదర్శి ఎండీ ఆజ్జు,ఎర్రబెల్లి దేవేందర్ రావు, రవీందర్ రావు, నాల్లని సత్య నారాయణ రావు, మళల్ రావు, నవీన్ పాల్గొన్నారు.

